మంగళవారం
TUESDAY
17.12.2024
సంచిక: 116
సంపుటి: 16
వెల రూ.6.00
పేజీలు: 8
PAGES: 8
హైదరాబాద్
HYDERABAD

సమగ్ర కథనాలు, ఈ పేపర్ కోసం స్కాన్ చేయండి

ఋషి

ధర్మం కోసం అక్షర తపస్సు తెలుగు దినపత్రిక

శ్రీకృష్ణుడి మాట

శ్రద్ధ, ఇంద్రియ నిగ్రహం కలిగేవారు జ్ఞానం పొందేందుకు సమర్థులు. అలాంటి జ్ఞానులు ఉత్కృష్టమైన మోక్షాన్ని పొందుతారు.

ముహూర్తం

మంగళవారం శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు మార్గశిర మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:43 సూర్యాస్తమయం - సా. 5:41 తిథిజి విదియ ఉ. 10:59 వరకు సంస్కృత వారం భౌమ వాసరః నక్షత్రం పునర్వసు రా. 12:45o వరకు యోగం బ్రహ్మ రా. 9:06 వరకు కరణం గరజి ఉ. 10:59 వరకు వనిజ రా. 10:30 వరకు వర్జ్యం ఉ. 8:48 నుండి ఉ. 10:25 వరకు దుర్ముహూర్తం ఉ. 8:55 నుండి ఉ. 9:38 వరకు రా. 10:54 నుండి రా. 11:46 వరకు రాహుకాలం మ. 2:56 నుండి సా. 4:19 వరకు యమగండం ఉ. 9:27 నుండి ఉ. 10:50 వరకు గుళికాకాలం మ. 12:12 నుండి మ. 1:34 వరకు బ్రహ్మముహూర్తం తె. 5:07 నుండి తె. 5:55 వరకు అమృత ఘడియలు రా. 10:23 నుండి రా. 11:57 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:50 నుండి మ. 12:34 వరకు

గమనిక: "o" అనగా మరునటి రోజున

Published From HYDERABAD || www.rhushinews.com facebook: rhushinews twitter: rhushinews instagram: rhushinews

సంక్రాంతికి కొత్త రేషన్ కార్డులు

తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

5 ఆర్డినెన్స్‌లకు ఆమోదం

సంక్రాంతికి రైతుభరోసా

- భూమిలేని పేదలకు తొలివిడతగా 6 వేలు
- రైతుకూలీలకు 12 వేలుకు గ్రీన్ సిగ్నల్
- ఈ-ఫార్ములా అవకతవకలపై విచారణ
- మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు
- ఏ బాంబ్ పేలుతుందో కేటీఆర్‌కు తెలుస్తుంది
- మీడియాతో మంత్రి పొంగులేటి వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 16 (ఋషి ప్రతినిధి): తెలంగాణ వాసులకు న్యూ ఇయర్‌తో పాటు సంక్రాంతి పండుగకు కానుకలు ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సుమారు ఐదు గంటలకు పైగా జరిగిన కేబినెట్ సమావేశంలో.. ఐదు ఆర్డినెన్స్‌లకు ఆమోదం తెలిపినట్టు సమాచారం. ముఖ్యంగా.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తరువాయి 2 వ పేజీలో...

నేడు లోక్‌సభకు జమిలి బిల్లు

సభలో ప్రవేశ పెట్టనున్న న్యాయశాఖ మంత్రి

అనంతరం జెపిసికి పంపేందుకు సిద్ధం

దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించే జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి.

3

కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు

31 లక్షల మందికి ప్రయోజనం

మండలిలో ఉత్తమ్ ప్రకటన

3

మేడారంకు మహర్దశ

అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయింపు.. నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.92 కోట్లు మంజూరు

పునర్నిర్మాణానికి టెండరు ప్రక్రియ పూర్తి.. 2026లో జరిగే మహాజాతర నాటికి పనులు పూర్తి

3

21 వరకు అసెంబ్లీ సమావేశాలు

బీఏసీలో శాసనసభ స్పీకర్ నిర్ణయం.. బీఏసీ లేకుండానే 2 బిల్లులు

- ఎన్ని రోజులు సభ నడుపుతారో స్పష్టతలేదు
- సభ కనీసం 15 రోజులు నడపాలి
- అసెంబ్లీలో ప్రభుత్వ ఆంక్షలపై హరీశ్ మండిపాటు
- శాసనసభలో విపక్ష సభ్యుల నినాదాలు
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డుల ప్రదర్శన
- సభా మర్యాదలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు
- ఆవేదన వ్యక్తం చేసిన స్పీకర్
- బీఆర్ఎస్ తీరును ఖండించిన మంత్రులు
- బీఏసీ నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం వాకౌట్

హైదరాబాద్, డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): హరీశ్ రావు ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. బీఏసీ లేకుండానే 2 బిల్లులు ప్రవేశపెట్టి, చర్చ పెట్టడం సంప్రదాయ విరుద్ధమని, కనీసం బీఏసీ మీటింగ్‌లో ఎన్ని రోజులు సభ నడుపుతారో కూడా స్పష్టంగా చెప్పడం లేదన్నారు. సభ కనీసం 15 రోజులు నడపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాత్రం 3, 4 రోజులు సభ నడుపుతామని చెబుతోందని ఇలా అయితే ప్రజా సమస్యలపై చర్చ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రభుత్వ ఆంక్షలపై కూడా హరీశ్ రావు మండి పడ్డారు. తొలిరోజు టీ షర్టులతో వస్తే ఎందుకు ఆపారని మీటింగ్‌లో నిలదీశామని హరీశ్‌రావు తెలిపారు. టీషర్టుతో పార్లమెంటుకు రాహుల్ వెళ్లట్లేదా అని ప్రశ్నించారు. లగచర్ల రైతులకు బేడీలపై చర్చించాలంటే స్పందించట్లేదన్నారు. సభలో పర్యాటకం కంటే లగచర్ల రైతులపై చర్చే ముఖ్యమని చెప్పామన్నారు. ప్రతి రోజూ జీరో అవర్ ఉండాలని కోరినట్లు హరీశ్ రావు తెలిపారు.అయితే ఈ ఆరోపణలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖండించారు. అసెంబ్లీ నిబంధనల మేరకే బీఏసీ జరిగిందని స్పష్టం చేశారు. బీఏసీలో బీఆర్ఎస్ వ్యవహరించిన తీరు సరిగ్గాలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అసెంబ్లీ లాబీలో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అసెంబ్లీ ఎన్ని రోజులు నడుపాలన్నది స్పీకర్ నిర్ణయిస్తారని, ఈ విషయం తరువాయి 2 వ పేజీలో...

రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

ఇప్పుడేమో రాజ్యాంగం అంటూ కలవరిస్తోంది

లోక్‌సభలో దుయ్యబట్టిన నిర్మలా సీతారామన్

5

మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు

ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్

తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

2

మసీదులో జైశ్రీరాం అంటే తప్పేంటి?

ఎలా నేరపూరిత చర్య అవుతుంది?

మసీదు లోపల నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారు?

ఫిర్యాదుదారున్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (ఋషి ప్రతినిధి): జై శ్రీరామ్ నినాదాలు చేయడం నేరపూరిత చర్య ఎలా అవుతుందని సుప్రీంకోర్టు సోమవారం ప్రశ్నించింది. మసీదు లోపల నినాదాలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు వ్యక్తులపై విచారణను కొట్టివేస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీల్‌ను సమీక్షిస్తూ న్యాయమూర్తులు పంకజ్ మిథాల్, సందీప్ మెహతా ఈ అంశాన్ని లేవనెత్తారు. మసీదు లోపల 'జై శ్రీరామ్' నినాదాలు చేసిన ఇద్దరు వ్యక్తులపై విచారణను రద్దు చేసిన కర్ణాటక హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన భారత తరువాయి 2 వ పేజీలో...

మోహన్‌బాబు వివాదంలో 3 కేసులు

దర్యాప్తు కొనసాగుతోందన్న సిపి సుధీర్ బాబు

3

హైదరాబాద్‌లో 7.1 డిగ్రీలు

ఎన్నడూ లేనంతగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

2

ఋషి దినపత్రిక కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా పనిచేయుటకు మండలాల వారీగా విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్న యువకులు 9666711515 నంబర్‌కు వాట్సాప్ ద్వారా,
rhushinews@gmail.com
మెయిల్‌కు బయో డేటా పంపగలరు.

21 వరకు అసెంబ్లీ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి

పదేళ్లు పాలించిన వారికి ఇది తెలియదా అంటూ ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావు చెప్పినట్లు సభ పనిదినాలు ఉండాలంటే ఎలా అని ప్రశ్నించారు. తాను ఎల్‌వోపీగా ఉన్నప్పుడు గత ప్రభుత్వం ఇలాగే చేసిందన్న విషయం తనకు తెలియదా అన్నారు. ఇప్పుడు కూడా సభ ఎన్ని రోజులు జరపాలో స్పీకరే నిర్ణయిస్తారని తేల్చి చెప్పారు.శాసనసభలో విపక్ష సభ్యుల నినాదాల మధ్య సభ రేపటికి వాయిదా పడింది. సభా మర్యాదలు దెబ్బతీసేలా సభ్యులు వ్యవహరిస్తున్నారని స్పీకర్? ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశమైంది. అయితే బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు వాకౌట్ చేశారు. సభా పని దినాలు, సబ్జెక్ట్‌పై క్లారిటీ ఇవ్వనందుకు వాకౌట్ చేసిన బీఆర్ఎస్ ప్రకటించింది. మరోవైపు టీ షర్ట్స్‌పై బీఏసీలో వాడి వేడి చర్చ జరిగింది. టీ షర్ట్స్ వేసుకుని వస్తే తప్పేంటని బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నించారు. పార్లమెంట్‌కు రాహుల్ గాంధీ టీ షర్ట్స్ వేసుకుని వెళ్లడం లేదా అని సమావేశంలో హరీష్ రావు ప్రశ్నించారు. బీఏసీ సమావేశంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. గంట సేపు సమావేశం జరిగినా సభ పనిదినాలపై స్పష్టత ఇవ్వడం లేదని ఆయన అన్నారు. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేసినట్ల మాజీ మంత్రి తెలిపారు. 'మేము 15రోజులు సభ పెట్టాలని అడిగాము. సభను నాలుగైదు రోజులే నడిపే మూడ్‌లో ఉన్నారు. మమ్మల్ని అడ్వయిజ్ మాత్రమే ఇవ్వాలని సీఎం అన్నారు. కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అంటున్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసింది. ప్రోటోకాల్ పాటించడం లేదని స్పీకర్‌కు చెప్పాం. బీఏసీ పెట్టకుండానే బిల్స్ ఎలా పెడతారు అని అడిగాము. పెళ్ళిళ్లు ఉన్నాయని సభ పెట్టకపోవడం ఏంటని అడిగాము. కనీసం 15 రోజులు ఈసారి సభ నడపాలని బీఆర్ఎస్ నుంచి అడిగాం. ప్రతిరోజూ జీరో అవర్ పెట్టాలని అడిగాం. టీషర్ట్‌లతో ఎందుకు రానియడం లేదని గట్టిగా అడిగాము. మీ నాయకుడు రాహుల్ గాంధీ టీ షర్ట్‌లతో వెళ్ళాడు కదా అని గుర్తు చేశాము. బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారు' అంటూ హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు.బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. స్పీకర్ ఛాంబర్ లో బీఏసీ భేటీ జరిగింది. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం హరీష్ రావు, ఎంఐఎం సభ్యులు హాజరయ్యారు. కాగా.. సభలో మీరు కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అనడంతో బీఆర్ఎస్ వాకౌట్ చేసిందన్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసిందని హరీష్ రావు తెలిపారు. సభ పని దినాలు అజెండా పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని నిరసన తెలిపామన్నారు. సభ గంటన్నర పాటు కొనసాగిందన్నారు. సభలో మంత్రి ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. దీంతో సభ్యుల వద్ద ప్లకార్డులను తీసుకురావాలని మార్షల్స్‌కు స్పీకర్ ఆదేశించారు. ప్లకార్డులను మార్షల్స్‌కు ఇస్తే మాట్లాడే అవకాశమిస్తామని స్పీకర్ సభ్యులకు సూచించారు. విపక్ష సభ్యుల నినాదాల మధ్య సభను రేపటికి వాయిదా వేశారు. శాసనసభలో బీఆర్ఎస్ నేతల తీరును ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు ఖండించారు. పర్యాటక అంశంపై మంత్రి మాట్లాడుతుంటే అడ్డుకున్నారని మండిపడ్డారు. సభా సంప్రదాయాలను విపక్షసభ్యులు పట్టించుకోవట్లేదని ఆక్షేపించారు. సభా మర్యాదకు భంగం కలిగించడం సరికాదని భట్టి విక్రమార్క హితవుపలికారు. సభాపతిపై విపక్ష సభ్యులకు గౌరవం ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోవైపు శాసనసభలో బీఆర్ఎస్ నాయకులు ప్లకార్డులు ప్రదర్శించడాన్ని మంత్రి శ్రీధర్‌బాబు తప్పుపట్టారు. సభా సంప్రదాయాలను విపక్షాలు గౌరవించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్ ఆదేశాలను సభ్యులు పక్కనపెట్టడం సరికాదన్నారు. విపక్షాలు లేవనెత్తిన ప్రతి అంశంలో ప్రభుత్వం జవాబిస్తుందన్నారు. బీఏసీ భేటీలో విపక్షాలు అభిప్రాయాలు తీసుకున్నారని తెలిపారు. విపక్షసభ్యులు సభా సమయం వృథా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మరో ఐదు రోజుల పాటు జరుగనున్నాయి. ఈ మేరకు బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 21 వరకు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి.

సంక్రాంతికి కొత్త రేషన్ కార్డులు

మొదటి పేజీ తరువాయి

అర్హులైన అన్నదాతలకు రైతు భరోసా ఇవ్వటంపై చర్చించిన కేబినెట్.. కీలక నిర్ణయం తీసుకుంది. గతకొంతకాలంగా చెప్తూ వస్తున్నట్టుగానే.. ఎట్టి పరిస్థితుల్లో సంక్రాంతి పండుగకు అన్నదాతల అకౌంట్లలో రైతు భరోసా డబ్బులు జమ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. మరోవైపు.. ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీ అయిన భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని చెప్పిన హామీని కూడా అమలు చేసేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిసెంబర్ 28న భూమిలేని నిరుపేదలకు మొదటి విడతగా రూ. 6 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. డిసెంబర్ 28న నిరుపేద అకౌంట్లలోకి రూ. 6 వేలు జమ చేయనున్నట్టు కేబినెట్ నిర్ణయించింది. మరోవైపు.. తెలంగాణ వాసులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూ స్తున్న కొత్త రేషన్ కార్డుల మంజూరుపై కూడా కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు.. మంత్రివర్గం నిర్ణయించింది. మరోవైపు.. ఎప్పటి నుంచో చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో.. కేటీఆర్ ఈ-ఫార్ములా రేస్ వ్యవహారంలో జరిగిన అవకతవకలపై విచారణకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపినట్టుగా ప్రభుత్వం వెల్లడించింది. న్యాయనిపుణుల సలహాలు తీసుకుని గవర్నర్ ఆమోదం తెలిపారని.. సీఎస్ ద్వారా ఏసీబీకి లేఖ పంపుతామని సర్కార్ పేర్కొంది. ఈ క్రమంలోనే.. ఏసీబీకి లేఖ పంపాలని సీఎస్ శాంతి కుమారికి కేబినెట్ ఆదేశాలు జారీ చేసింది. ఇదే క్రమంలో.. కేబినెట్ భేటీ అనంతరం మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. కేటీఆర్ ఫార్ములా ఈ కారు రేసింగ్ వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏ బాంబు పేలుతుందన్నది కేటీఆర్‌కు త్వరలోనే తెలుస్తుందని చెప్పుకొచ్చారు. కేటీఆర్‌ను అరెస్ట్ చేయటం గురించి తనకు తెలియదని తెలిపారు. కేటీఆర్‌ను అరెస్టు చేస్తే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందనడం వారి అహంకారపురిత మాటలకు నిదర్శనమని పొంగులేటి తెలిపారు. ప్రతిపక్షంగా విమర్శలు చేయడంలో తప్పు లేదన్నారు మంత్రి. కక్ష పూరితంగా కాంగ్రెస్ వ్యవహరించడం లేదని క్లారిటీ ఇచ్చిన మంత్రి.. తప్పులను బయటకు తీసి చర్చలో పెట్టామని పేర్కొన్నారు. ఐఏఎస్ అరవింద్ కుమార్‌పై కూడా చర్యలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మంత్రి పొంగులేటి తెలిపారు.

మసీదులో జైశ్రీరాం అంటే తప్పేంటి?

మొదటి పేజీ తరువాయి

అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. హైదర్ అలీ సిఎం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఒక నిర్దిష్ట మతపరమైన పదబంధాన్ని లేదా పేరును అరుస్తుంటే అది ఎలా నేరం అని బెంచ్ ప్రశ్నించింది. మసీదు లోపలికి వచ్చి నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారని సుప్రీంకోర్టు ఫిర్యాదుదారుని ప్రశ్నించింది. విచారణ సందర్భంగా, పిటిషనర్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది.ఈ ప్రతివాదులను ఎలా గుర్తిస్తారు? అవన్నీ సీసీటీవీలో రికార్డయ్యాయని అంటున్నారు. లోపలికి వచ్చిన వ్యక్తులను ఎవరు గుర్తించారని బెంచ్ ప్రశ్నించింది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 లేదా సెక్షన్ 447లోని నిబంధనలను అభియోగాలు తాకడం లేదని హైకోర్టు గుర్తించిందని ధర్మాసనం పేర్కొంది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 క్రిమినల్ బెదిరింపులకు సంబంధించిందని, అయితే సెక్షన్ 447 నేరపూరిత అతిక్రమణకు శిక్షను సూచిస్తుందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫిర్యాదును ప్రస్తావిస్తూ, ఎఫ్ఐఆర్ నేరాల ఎన్‌సైక్లోపీడియా కాదని కామత్ అన్నారు. మసీదులోకి ప్రవేశించిన అసలు వ్యక్తులను మీరు గుర్తించగలిగారా? దీనిపై రాష్ట్ర పోలీసులు వివరణ ఇవ్వాల్సి ఉంటుందని కామత్ అన్నారు. దీనిపై ధర్మాసనం పిటిషన్ కాపీని రాష్ట్రానికి ఇవ్వాలని పిటిషనర్‌ను కోరగా, కేసు తదుపరి విచారణను 2025 జనవరికి వాయిదా వేసింది.అంతకుముందు సెప్టెంబర్ 13న, ఈ కేసులో ఇద్దరు వ్యక్తులపై క్రిమినల్ ప్రొసీడింగ్‌లను కర్ణాటక హైకోర్టు రద్దు చేసింది. ఎవరైనా 'జై శ్రీరామ్' అంటూ నినాదాలు చేస్తే ఏ వర్గానికి చెందిన వారి మనోభావాలను ఎలా దెబ్బతీస్తారన్నది అర్థం కావడం లేదని కర్ణాటక హైకోర్టు తన ఉత్తర్వుల్లో

పేర్కొంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రజా విఘాతం లేదా ఎలాంటి చీలిక ఏర్పడినట్లు ఎలాంటి ఆరోపణలు లేవని వ్యాఖ్యానించింది. ఐపిసి సెక్షన్ 506 ప్రకారం నేరపూరిత బెదిరింపు నేరానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఎవరో కూడా ఫిర్యాదుదారు చూపలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. మసీదులోకి ప్రవేశించి మతపరమైన నినాదాలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు వ్యక్తులు దాఖలు చేసిన పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్, ప్రొసీడింగ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన 2023 సెప్టెంబర్ 24న జరిగింది. పుత్తూరు సర్కిల్‌లోని కడప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మసీదులోకి ప్రవేశించి 'జై శ్రీరామ్' నినాదాలు చేయడంతో బెదిరింపులకు దిగారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఎలాంటి ఆరోపణ చేసిన నేరాలకు సంబంధించిన ఆధారాలు లేకుండా, పిటిషనర్‌లపై విచారణ కొనసాగించడం చట్టపరమైన దుర్వినియోగం అవుతుందని, న్యాయపరమైన అనుచితానికి దారి తీస్తుందని హైకోర్టు నిర్ధారించింది.

మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు

ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్.. తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది మార్చి 5 నుంచి 25 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. జనవరి 29న ఎథిక్స్ అండ్ హ్యూమస్ వ్యాల్యూస్ పరీక్ష, 30న పర్యావరణ పరీక్ష జరగనుంది. ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షను ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు జనవరి 1న, సెకండియర్ విద్యార్థులకు ఫిబ్రవరి 1న నిర్వహించనున్నారు. రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు ఒకేసారి ఈ పరీక్షను నిర్వహిస్తారు.ఇంటర్ రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 3, 2025 నుంచి ఫిబ్రవరి 22, 2025 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. రెండు సెషన్లలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల టైమ్ టేబుల్ విడుదలైంది. మార్చి 1నుంచి ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా ప్రకటించారు. ఇంటర్మీడియట్ రెగ్యులర్,ఒకేషనల్ విద్యార్థులకు మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు 9 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయి.

తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఇదే..

ఫస్ట్ ఇయర్ పరీక్షల తేదీలు:

05-03-2025 - పార్ట్-2 సెకండ్ లాంగ్వేజ్
07-03-2025 - పార్ట్-1 ఇంగ్లిష్ పేపర్
11-03-2025 - మ్యాథ్స్ పేపర్ 1, బోటనీ పేపర్-1 , పొలిటికల్ సైన్స్ పేపర్-1
13-03-2025 - మ్యాథ్స్ పేపర్ 1 , జువాలజీ పేపర్ -1, హిస్టరీ పేపర్-1
17-03-2025 - ఫిజిక్స్ , ఎకనామిక్స్
19-03-2025 - కెమిస్ట్రీ , కామర్స్

సెకెండ్ ఇయర్ పరీక్షల తేదీలు:

06-03-2025 - పార్ట్-2 సెకండ్ లాంగ్వేజ్
10- 03-2025 - పార్ట్-1 ఇంగ్లిష్
12-03-2025 - మాథ్స్ పేపర్ 2, బోటనీ , పొలిటికల్ సైన్స్
15-03-2025 - మ్యాథ్స్ పేపర్ 2, జువాలజీ, హిస్టరీ
18-03-2025 - ఫిజిక్స్ , ఎకనామిక్స్
20-03-2025 - కెమిస్ట్రీ , కామర్స్

హైదరాబాద్‌లో 7.1 డిగ్రీలు

ఎన్నడూ లేనంతగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్, డిసెంబర్ 16 (ఋషి ప్రతినిధి): హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం 10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శ్‌నగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీలు రికార్డయ్యాయి. నిర్మల్ జిల్లా తాండ్రలో 6.3, ఆదిలాబాద్ జిల్లా పోచర 6.4, జైనాథ్ 6.5, అర్లి (టీ) 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్‌లోని బంట్వారం 6.7, సంగారెడ్డిలోని న్యాల్కల్‌లో 6.7, ఎలిమినేడు, రాచలూరు (రంగారెడ్డి) 6.7, సిర్పూర్ యూ (ఆసిఫాబాద్) 6.7, చందనపల్లి (రంగారెడ్డి) 6.7, కోహిర్ (సంగారెడ్డి) 6.7, మర్పల్లి (వికారాబాద్) 6.8, వికారాబాద్ జిల్లాలోని నగరం (టీ), మన్నెగూడలో 6.8, నల్లవెల్లి (సంగారెడ్డి) 6.8, పోతరెడ్డిపేట (సిద్దిపేట) 6.9, జహీరాబాద్ (సంగారెడ్డి) 6.9, మెనూర్ (కామారెడ్డి) 6.9, రాఘవపేట (జగిత్యాల) 7.3, కెరమెరి (ఆసిఫాబాద్) 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తరాది నుంచి ఈదురుగాలులు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.

రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన
చరిత్ర కాంగ్రెస్‌ది

ఇప్పుడేమో రాజ్యాంగం అంటూ కలవరిస్తోంది

లోక్‌సభలో దుయ్యబట్టిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): కుటుంబం కోసం రాజ్యాంగాన్నే మార్చివేశారని కాంగ్రెస్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దుయ్యబట్టారు. ఇప్పుడు మాత్రం రాజ్యాంగ పరిరక్షణ గురించి ప్రసంగాలు చేస్తోందని సీతారామన్ మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాజ్యసభలో సోమవారం ప్రత్యేక చర్చ జరుగుతోంది. అధికార పక్షం తరపున కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ చర్చను ప్రారంభించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'రెండో ప్రపంచయుద్ధం తర్వాత దాదాపు 50 దేశాలకు స్వాతంత్ర్యం లభించింది. అవి రాజ్యాంగాన్ని రచించుకున్నాయి. కాలక్రమంలో పలు దేశాలు తమ రాజ్యాంగం అసలు ఉద్దేశాన్ని మార్చివేశాయి. కానీ మన రాజ్యాంగం మాత్రం కాలపరీక్షలను తట్టుకొని నిలబడింది. వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేసేందుకు కాంగ్రెస్ సవరణలు చేసింది.ఇందిర హయాంలో విధించిన ఎమర్జెన్సీ, 42వ రాజ్యాంగ సవరణ గురించి ఆమె ప్రస్తావించారు. 'కాంగ్రెస్ చేసిన సవరణలు రాజ్యాంగం బలోపేతానికి కాదు. అధికారంలో ఉన్నవారిని రక్షించుకోవడానికి.. కుటుంబం కోసం ఈ ప్రక్రియను ఉపయోగించారు' అని వ్యాఖ్యలు చేశారు. ఇందిర అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని నిలిపివేయాలని ప్రయత్నించారని భాజపా చీఫ్, కేంద్రమంత్రి జేపీ నడ్డా విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నుంచి అభ్యంతరం వ్యక్తమైంది.

నేడు లోక్‌సభకు జమిలి బిల్లు

సభలో ప్రవేశ పెట్టనున్న న్యాయశాఖ మంత్రి

అనంతరం జెపిసికి పంపేందుకు సిద్ధం

న్యూఢిల్లీ,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించే జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. వాస్తవానికి రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల సవరణ బిల్లును సోమవారం సభలో ప్రవేశ పెట్టనున్నట్లు ముందుగా వార్తలు వచ్చాయి. అయితే తాజాగా రివైజ్ చేసిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో వీటిని తొలగించారు. లోక్‌సభ కార్యదర్శి విడుదల చేసిన రివైజ్డ్ జాబితాలో సోమవారం ఈ రెండు బిల్లులకు సంబంధించిన అజెండాను పెట్టలేదు. దీంతో ఈ బిల్లులు నేడు సభ ముందుకు రాలేదు. మంగళవారం ఈ బిల్లులు లోక్‌షభ ముందుకు రానున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. ఈ క్రమంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రణాళికకు శ్రీకారం చుట్టారు.

ఎట్టకేలకు పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం లోక్‌సభ లో ప్రవేశపెట్టనుంది. జమిలి ఎన్నికల నిర్వహణపై అనేక అనుమానాలు నెలకొన్నవేళ దీనిపై విస్తృత సంప్రదింపుల కోసం బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపించాలని స్పీకర్ ఓం బిర్లాను కేంద్రమంత్రి అభ్యర్థించనున్నారు. అనంతరం దీనిపై ప్యానెల్ కమిటీ ఏర్పాటుకు సభ్యులను ప్రతిపాదించాలని సభాపతి పార్టీలను కోరనున్నారు. సాయంత్రానికి కమిటీ సభ్యులను ప్రకటించే అవకాశం ఉంది. పార్లమెంట్‌లో పార్టీల సంఖ్యాబలం ఆధారంగా కమిటీలో వారికి చోటు దక్కుతుంది. అంటే అతిపెద్ద పార్టీ అయిన భాజపా నుంచి ఒక ఎంపీ కమిటీ చైర్మన్‌గా ఉంటారు. తొలుత ఈ ప్రతిపాదిత కమిటీకి 90 రోజుల సమయం కేటాయిస్తారు. అవసరాన్ని బట్టి ఆ తర్వాత దాన్ని పొడిగిస్తారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో జమిలి ప్రణాళికకు ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టి.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులను కేంద్ర కేబినెట్ ఈనెల 12న ఆమోదించింది. వీటిని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే లోక్‌సభ ముందుకుతీసుకురావాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది. ప్రస్తుత శీతాకాల సమావేశాలు ఈనెల 20తో ముగియనున్నాయి.

బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు,

పట్టణాల అభివృద్ధికి కోట్లు

కాంగ్రెస్ నిర్లక్ష్యంతో కుంటుపడుతున్న గ్రామాలు, పట్టణాలు

చిన్నచిన్న బిల్లులు చెల్లించటానికి కూడా కాంగ్రెస్ పేచీ: హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 16 (ఋషి ప్రతినిధి): బీఆర్ఎస్ పాలనలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టి ప్రతి నెల గ్రామాలకు 275 కోట్లు, పట్టణాలకు 150 కోట్లు ఇచ్చామని మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు అన్నారు. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది కాలంలో పల్లె, పట్టణ ప్రగతి కింద ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వడం లేదని విమర్శించారు. గ్రామపంచాయతీలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడంతో తెలంగాణ పల్లెలకు పోతే చికన్ గున్యా వంటి వ్యాధులు వస్తాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థాయికి పరిస్థితి వెళ్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనినిబట్టి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు తెలిసిపోతున్నదని మండిపడ్డారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో భాగంగా సర్పంచులకు పెండింగ్ బిల్లులపై హరీశ్‌రావు ప్రశ్నలేవనెత్తారు. దీనికిగాను మంత్రి సీతక్క సర్పంచ్‌లకు చెల్లించాల్సిన బిల్లులు రూ.691 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. దీనిపై హరీశ్‌రావు మాట్లాడుతూ.. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు, కానీ చిన్న కాంట్రాక్టర్లకు సంవత్సరకాలం నుంచి 691 కోట్లు నిధులు ఇవ్వకుండా సర్పంచులు, ఎంపీటీసీలను ప్రభుత్వం గోస పెడుతున్నదని విమర్శించారు. చివరికి వారు గవర్నర్, మంత్రులను కలిసి మొరపెట్టుకున్నారని అయినా లాభం లేదని చలో అసెంబ్లీకి పిలుపునిస్తే వారిని అరెస్టు చేస్తున్నారని చెప్పారు. 'బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ పల్లెలు అద్భుతంగా కేసీఆర్ నాయకత్వంలో తీర్చిదిద్దబడ్డాయి. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టి ప్రతి నెల గ్రామాలకు 275 కోట్లు, పట్టణాలకు 150 కోట్లు ఇచ్చాం. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది కాలంలో పల్లె, పట్టణ ప్రగతి కింద ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వకపోవడంతో ఈ సమస్య వచ్చింది. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీయల అవార్డులను ప్రకటిస్తే వాటిలో టాప్ 20లో 19 తెలంగాణ గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ ఘనత కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఆ రకంగా పల్లెలలను చేశాం. ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టరు, ట్యాంకరు, ట్రాలీ, నర్సరీ, డంప్‌యార్డ్, వైకుంఠధామం పెట్టి తెలంగాణ పల్లెలను దేశానికి ఆదర్శంగా నిలిపాం. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్ఎఫ్‌సీ నిధులు విడుదల కావడం లేదు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈజీఎస్ నిధులు, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులను దారిమళ్లించారు. జీపీ జనరల్ ఫండ్స్.. వాళ్ల డబ్బులు వాళ్లు ఖర్చుపెట్టుకోవడానికి ఆర్థికశాఖ క్లియరెన్స్ ఇవ్వకపోవడంతో చెక్కులు పాసవకపోవడంతో నేడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. అప్పులు చేసి, బంగారం కుదవపెట్టి పనిచేస్తే బిల్లులు ఇవ్వరా? ఒక్క నవంబర్ నెలలో బడా కాంట్రాక్టర్లకు రూ.1200 కోట్ల బిల్లులు ఇచ్చారు. రూ.5 లక్షలు, రూ.10 లక్షల పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల బిల్లులను చెల్లించకుండా పగబట్టి, కక్షతో వారిని ఇబ్బంది పెడుతున్నారు. గ్రామ పంచాయతీలకు క్రమంతప్పకుండా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోవడంతో తెలంగాణకు పోతే చికన్‌గున్యా వ్యాధులు వస్తున్నాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థితికి పరిస్థితి తీసుకొచ్చారు. దీనిని బట్టి పల్లెలను కాంగ్రెస్ సర్కార్ ఏవిధంగా నిర్లక్ష్యం చేసిందో అర్థమవుతుంది. ఇది మన రాష్ట్రానికే కాదు, మన దేశానికే అవమానం. మీ పాలన ఈ విధంగా ఉన్నది. సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు దిగిపోయి తొమ్మిది నెలలైనా ఇంకా వారికి జీతాలు చెల్లించలేదు. ఒకటో తేదీన జీతాలిస్తున్నమని గొప్పగా చెబుతరు.. కానీ జెడ్పీ చైర్మెన్లకు జెడ్పీటీసీలు, ఎంపీటీలకు ఇంప్పటికీ వారికి మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. వారికి స్పష్టమైన తేదీ చెప్పాలి. పంచాయతీ ఎన్నికలలోపు వారికి జీతాలు చెల్లించాలి. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రాజీవ్‌గాంధీ తెచ్చిన 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం, గ్రామపంచాయతీలను బలోపేతం చేస్తామన్నరు. క్రమంతప్పకుండా నిధులు విడుదల చేస్తామన్నారు. మాజీ సర్పంచులు, జెడ్పీటీసీలకు పింఛన్లు ఇస్తామన్నరు. అవేమీ చేయకుండా కనీసం జీతాలు కూడా ఇస్తాలేరు. వారి జీతాలు, పెండింగ్ నిధులను ఎప్పటిలోగా క్లియర్ చేస్తరో స్పష్టంగా చెప్పాలని' హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాగా, సర్పంచుల పెండింగ్ బిలులపై ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

రుణాలపై తప్పులు నివేదిక సమర్పించిన కాంగ్రెస్

రూ.3.89 లక్షల కోట్లు ఉందని ఆర్ఐబీ చెబితే

రూ.7 లక్షల చూపి తప్పుదోవ

విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 16 (ఋషి ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌పై తప్పుడు నివేదికలు వెల్లడించిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవమని "హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్" పేరుతో ఆర్బీఐ విడుదల చేసిన నివేదికలో నిరూపితమైందని కేటీఆర్ అన్నారు. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,89, 673 కోట్లకు చేరిందని ఆర్బీఐ వెల్లడించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్బీఐ నివేదికలో స్పష్టం చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ.7లక్షల కోట్లు అంటూ తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. రాష్ట్ర అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగానే తప్పుడు సమాచారమిచ్చి, గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించారని అన్నారు. అందుకే తెలంగాణ శాసనసభ కార్య విధాన మరియు కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం బీఆర్ఎస్ శాసనసభా పక్షం తరఫున ఆర్థిక మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న అంశంలోనూ సభా హక్కుల నోటీసులు ఇచ్చామని తెలిపారు. లగచర్ల వంటి బాధాకరమైన సంఘటన జరిగినప్పుడు, టూరిజంపైన అసెంబ్లీలో చర్చ పెట్టడం ప్రభుత్వ ప్రాధాన్యతలకు అద్దం పడుతుందని కేటీఆర్ విమర్శించారు. లగచర్ల అంశంపై శాసనసభలో చర్చించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. అసలైన అప్పులతో రాష్ట్ర ప్రభుత్వం సవరణ స్టేట్‌మెంట్ ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సవరణ ఇవ్వని పక్షంలో సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కోరారు. గతంలో తానే స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిపై ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌ను అప్పటి స్పీకర్ మనోహర్ అంగీకరించారని గుర్తుచేశారు. దానిపై అప్పుడు సభలో చర్చ జరిగిందని పేర్కొన్నారు. గతంలో ఉన్న పద్ధతులు, సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రివిలేజ్ మోషన్ కు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను విజ్ఞప్తి చేశామని తెలిపారు. గతంలో ఉన్నటువంటి సాంప్రదాయాలను పరిగణలోకి తీసుకుని సభా హక్కుల ఉల్లంఘన తీర్మానానికి స్పీకర్ గద్దం ప్రసాద్ శాసనసభలో అనుమతి ఇస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు అప్పులపై బయట కూడా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 7 లక్షల కోట్ల అప్పు అంటూ లేని అప్పు గురించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్లు చెబుతున్న అప్పుల లెక్కలు తప్పు కాబట్టి.. ఈ ప్రభుత్వం కడుతున్నామని చెబుతున్న నెలకు 6వేల 500 కోట్ల వడ్డీ లెక్కలు కూడా తప్పే అని స్పష్టం చేశారు. ఏడాదికి కేవలం రూ.22 వేల కోట్ల వడ్డీ మాత్రమే కడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉండగా కేవలం టూరిజంపైనే రాష్ట్ర ప్రభుత్వం చర్చకు స్వీకరించడం బాధాకరమని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఢిల్లీ టూరిజం, జైలు టూరిజం బాగా నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీకి 100కి పైగా చేసిన పర్యటనలతో ఢిల్లీ టూరిజం బాగా పెరిగిందని విమర్శించారు. మరోవైపు 40 మంది లగచర్ల రైతులను జైలులో పెట్టడం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న సోషల్ మీడియా కార్యకర్తల నుంచి మొదలుకొని పార్టీ నాయకులను జైల్లో పెడుతున్న జైలు టూరిజం.. బెయిల్ వచ్చిన తర్వాత కూడా నటులను జైలులో ఉంచుతున్న జైలు టూరిజం.. ప్రభుత్వ పథకాలపై మాట్లాడుతుంటే జైలుకు పంపిస్తామని ముఖ్యమంత్రి చేస్తున్న జైలు టూరిజం.. ఈ విధంగా తెలంగాణలో జైలు టూరిజం బాగా నడుస్తుందని అన్నారు. సర్పంచ్‌ల సమస్యలపై కూడా శాసన సభలో చర్చకు లేవనెత్తామని కేటీఆర్ తెలిపారు. సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశామన్నారు. గత నెలలో బడా కాంగ్రాక్టర్లకు ఇచ్చిన రూ.1200 కోట్ల నిధుల్లో సగం ఇస్తే.. సర్పంచ్‌ల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని స్పీకర్‌కు కూడా విజ్ఞప్తి చేశామని నచెప్పారు. లగచర్ల అంశంపై కూడా సభలో చర్చించాలని స్పీకర్‌ను కోరినట్లు కేటీఆర్ తెలిపారు. రైతులను అక్రమంగా జైలులో ఉంచిన కాంగ్రెస్ సర్కార్ తీరుపై రాష్ట్ర ప్రజలు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని శాసన సభలో తెలియజేయాలని డిమాండ్ చేశారు.

పురిటినొప్పులతో.. గ్రూప్-2 పరీక్షకు!

గర్భిణికి అండగా అధికార యంత్రాంగం

నాగర్‌కర్నూల్,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. పురిటి నొప్పులతోనే ఓ అభ్యర్థి గ్రూప్-2 పరీక్ష రాశారు. బల్మూర్ మండలం బాణాల గ్రామానికి చెందిన రేవతి నాగర్ కర్నూల్ పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రూప్-2 పరీక్ష రాసేందుకు వెళ్లారు. పరీక్ష రాస్తున్న సమయంలోనే ఆమెకు పురిటి నొప్పులు వచ్చాయి. అప్రమత్తమైన పరీక్ష నిర్వహణ సిబ్బంది.. ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. అందుకు ఆమె అంగీకరించలేదు. పరీక్ష రాస్తానని చెప్పారు. ఆమె కాన్పు తేదీ ఇవాళే కావడంతో అందరూ కాస్త ఆందోళనకు గురయ్యారు. అయినా, ఆమె పట్టు వదలకుండా పరీక్ష రాస్తానని చెప్పడంతో.. అధికారులు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ సంతోష్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం.. పరీక్ష కేంద్రంలో 108 అత్యవసర వాహనాన్ని అందుబాటులో ఉంచారు. ప్రత్యేక వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఆమెకు ఎప్పుడు తీవ్ర నొప్పులు వచ్చినా.. ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు అన్నీ సిద్ధంగా ఉంచారు. రేవతి భర్త, ఆమె తల్లి అందుబాటులో ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో చోరీ

హైదరాబాద్,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో భారీ దొంగతనం జరిగింది. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలోకి కొంతమంది దుండగలు చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఉన్న 7.5 లక్షల రూపాయల నగదును దుండగులు చోరీ చేసినట్లు సమాచారం. ఆదివారం రాత్రి ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న జైపాల్ యాదవ్ ఫిలిం నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆయన నివాసానికి వెళ్లి పరిశీలించారు. ఈ ఘటనపై విచార చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

గురుకులాలంటేనే కేసీఆర్ గుర్తుకొస్తారు

సమస్యలపై చర్చించాలంటే పారిపోతున్న కాంగ్రెస్

కాంగ్రెస్ వద్ద సరైన లెక్కలు కూడా లేవు: సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 16 (ఋషి ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద స్కూళ్లపై సరైన లెక్కలు కూడా లేవని, స్కూళ్లలో జీరో ఎన్‌రోల్‌మెంట్‌పై చర్చించాలని కోరామని, విద్యాలయాలపై తమ ప్రశ్నను చర్చకు అనుమతించలేదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురుకులాలు అంటే ఈ ప్రభుత్వానికి కేసీఆర్‌నే కనిపిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన గురుకులాల్లో 5 లక్షల మంది చదువుతున్నారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో ఈ ఏడాది 2 లక్షల మంది తక్కువగా చేరారని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు. కేవలం 10 మంది విద్యార్థులున్న దాదాపు 4 వేల స్కూళ్లు ఉన్నాయని చెప్పారు. 10 మందికి లోపు విద్యార్థులున్న స్కూళ్ల టీచర్లను వేరే చోటికి బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. దాదాపు 6 వేల స్కూళ్లు మూసివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. కేసీఆర్ హయాంలో విద్యార్థులకు మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ ఇచ్చామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వం మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ ఎత్తిసిందని అన్నారు. విషాహారం, కుక్క, పాముకాట్లతో గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై అసెంబ్లీలో బీఆర్ఎస్ అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం పారిపోయిందని అన్నారు.

అసెంబ్లీ జరుగుతుండగా విధాన ప్రకటనలా?

భట్టి ప్రకటనలపై కెటిఆర్ అభ్యంతరం

హైదరాబాద్,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): అసెంబ్లీ జరిగే సమయంలో విధాన పరమైన ప్రకటనలు అసెంబ్లీ ఆవరణలో చేయొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ లాబీ వద్ద చిట్ చాట్ లో కేటీఆర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ జరిగే సమయంలో విధాన పరమైన ప్రకటనలు బయట చేయొద్దని తెలిపారు. అసెంబ్లీ సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై బయట మాట్లాడారని తెలిపారు. ఇది ఎంత వరకు సబబు అని స్పీకర్ ను ప్రశ్నించామన్నారు. వారు చేస్తే తప్పుకాదు.. అదేపని మేము చేస్తే తప్పా? అని ప్రశ్నించారు. ప్లే కార్డులు తేవద్దు అంటున్నారని మండిపడ్డారు.

కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు

31 లక్షల మందికి ప్రయోజనం

మండలిలో మంత్రి ఉత్తమ్ ప్రకటన

హైదరాబాద్,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): ప్రభుత్వ అంచనా ప్రకారం.. కొత్తగా పది లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉండవచ్చని.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా 31 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల మంజూరికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను కుడా ఆధారం చేసుకుంటామన్నారు. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీతో.. ప్రభుత్వంపై అదనంగా రూ.956 కోట్ల భారం పడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులను జారీ చెయ్యబోతున్నట్లు ఉత్తమ్ వెల్లడించారు ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదుకు.. మీ సేవ కేంద్రం ద్వారా గడిచిన పదేళ్లుగా వచ్చిన 18 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం నియమించారని చెప్పారు. తనను చైర్మన్‌గా, సహచర మంత్రులు దామోదరం రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు సభ్యులుగా ఉన్నారని వెల్లడించారు. ఈ ఉప సంఘం పలుమార్లు సమావేశమై.. సిఫారసులను కేబినెట్ ఆమోదం కోసం పంపించినట్లు తెలిపారుతెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో సుప్రీంకోర్టుకు సక్సేనా కమిటీ సమర్పించిన సిఫారసులను పరిగణనలోకి తీసుకున్నట్లు ఉత్తమ్ చెప్పారు. అంతే గాకుండా రాష్ట్రంలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల నుండి సేకరించిన సూచనలను కుడా మంత్రివర్గ ఉప సంఘం పరిగణనలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. వీటన్నింటినీ అధ్యయనం చేసిన ఉపసంఘం.. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి అర్హతా ప్రమాణాలు నిర్ణయిస్తూ చేసిన సిఫారసులు.. కేబినెట్ ముందుంచినట్లు ఆయన వివరించారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల డీలర్ల భర్తీ ప్రక్రియను చేబడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలతో పాటు తాండాలలో కుడా చౌక ధరల దుకాణాల ఏర్పాటు చేస్తామన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలెవ్వరు వినియోగించక పోవడంతో.. దారి మళ్లుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందుకే తెల్ల రేషన్ కార్డు దారులందరికి ఇకపై సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు.తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతంలో.. 91 లక్షల 68 వేల 231 రేషన్ కార్డులు ఉండేవన్నారు. మొత్తం లబ్ధిదారుల సంఖ్య 3.38 కోట్లని ఆయన సభకు వివరించారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఇక్కడి నుండి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లారని.. 2 లక్షల 46 వేల 324 రేషన్ కార్డులు రద్దు అయినట్లు ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణా ఏర్పడ్డాక 2.7 కోట్ల లబ్ధిదారులకు గాను మొత్తం 89 లక్షల 21 వేల 907 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.

ప్రజా సమస్యల నుంచి పారిపోతున్న కాంగ్రెస్

ఎంత తప్పించుకున్న కాంగ్రెస్

పాలనను ఎండగడతాం : జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 16 (ఋషి ప్రతినిధి): ప్రజా సమస్యల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, బీఆంఎస్ నాయకులు జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఎంత తప్పించుకున్నా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సోమవారం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రజలపై పడిందని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చివేసిందని మండిపడ్డారు. మూసీ సుందరీకరణ పేరుతో బడాబాబులకు దోచిపెట్టే కుట్రకు తెరతీసిందని ఆరోపించారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తోందని తెలిపారు. జైలులో ఉన్న లగచర్ల గిరిజన రైతులపై ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండెపోటు వచ్చిన రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లారని అన్నారు. లగచర్ల ఘటనపై చర్చకు కోరితే ప్రభుత్వం పారిపోయిందని తెలిపారు.

అసెంబ్లీలో రైతుల అరెస్టులపై చర్చించాలి

జైల్లో ఉండాల్సిన తప్పుడు రైతులు

ఏం చేశారు : పాడి కౌశిక్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 16 (ఋషి ప్రతినిధి): అసెంబ్లీలో చర్చించాల్సింది టూరిజంపై కాదని లగచర్లలో రైతులను అక్రమంగా అరెస్టు చేయడంపై చర్చించాలని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. లగచర్ల రైతులు చేసిన తప్పేంటని ప్రశ్నించారు. నెల రోజులుగా జైల్లో వేసేంత తప్పు అన్నదాతు ఏం చేశారని నిలదీశారు. గుండెపోటు వచ్చిన హీరా నాయక్‌ను బేడీలు వేసి దవాఖానకు తీసుకెళ్లారని మండిపడ్డారు. తద్వారా యావత్ తెలంగాణ రైతులను అవమానించారని చెప్పారు. లగచర్లలో జరిగిన టెర్రర్‌పై చర్చ జరగాలని వాయిదా తీర్మానం ఇచ్చామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌తో కలిసి ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. అదానీ, అల్లుడు, అన్నదమ్ముల కోసం రేవంత్ భూసేకరణ చేస్తున్నారని ఆరోపించారు.

మోహన్‌బాబు వివాదంలో మూడు కేసులు

దర్యాప్తు కొనసాగుతోందన్న సిపి సుధీర్ బాబు

హైదరాబాద్,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): మోహన్ బాబు మంచు మనోజ్ వివాదంలో ఇప్పటికే మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని..దర్యాప్తు చేస్తున్నామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. మోహన్ బాబు అరెస్ట్ విషయంలో ఎక్కడ ఆలస్యం లేదని స్పష్టం చేశారు. ఆయన వద్ద మెడికల్ రిపోర్ట్ తీసుకోవాలని చెప్పారు. మోహన్ బాబుకు నోటీస్ ఇచ్చామని.. ఈ నెల 24 వ తేదీ వరకు సమయం అడిగారని తెలిపారు. 24వ తేదీ వరకు తెలంగాణ హైకోర్టు కూడా మోహన్ బాబుకు మినహాయింపు ఇచ్చిందని తెలిపారు. 24వ తేదీ లోపు ఎగ్జామిన్ చేయొచ్చా లేదా అనే విషయం గురించి కోర్టును అడుగుతామని అన్నారు. రాచకొండ పరిధిలో మోహన్ బాబుకు ఎలాంటి గన్ లైసెన్స్ లేవని తేల్చిచెప్పారు. మోహన్ బాబు వద్ద రెండు గన్స్ ఉన్నాయన్నారు. డబుల్ బ్యారెల్ ఒకటి .స్పానిష్ మేడ్ రివాల్వర్ ఒకటి ఉందని వివరించారు. మోహన్ బాబుకు మరోసారి నోటీస్ ఇస్తామని తెలిపారు. మరోవైపు నోటీసులకు స్పందించకపోతే అరెస్ట్ చేస్తామని రాచకొండ సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు. మరోవైపు.. మంచు ఫ్యామిలీలో ఇటీవల ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆ క్రమంలో మంచు మోహన్ బాబు, మంచు మనోజ్ మధ్య ఏదో జరుగుతుందంటూ ప్రచారం జరిగింది. దీంతో శంషాబాద్ మండలంలోని జల్‌పల్లిలో మోహన్ బాబు నివాసంలోకి మంచు మనోజ్ బలవంతంగా వెళ్లారు. ఆ తర్వాత మోహన్ బాబు ఆడియో క్లిప్ విడుదల చేశారు. అదే సమయంలో మోహన్ బాబు పెద్ద కుమారుడు మంచు విష్ణు.. విదేశాల నుంచి హైదరాబాద్ వచ్చారు. ఇంతలో విలేకర్ల సమావేశంలో మంచు మోహన్ బాబు సీరియస్ అయ్యారు. ఆ క్రమంలో ఓ మీడియా ఛానెల్ జర్నలిస్ట్‌పై ఆయన దాడి చేశారు. ఈ ఘటనపై జర్నలిస్ట్‌లు నిరసన బాట చేపట్టారు. ఈ నేపథ్యంలో పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో మోహన్ బాబుపై హత్యయత్నం కేసు నమోదు అయింది. ఇంతలో మంచు మనోజ్ మీడియా ముందుకు వచ్చి..బుధవారం సాయంత్రం.. అంటే డిసెంబర్ 11వ తేదీ మీడియా ముందుకు వచ్చి.. అన్ని విషయాలు వివరిస్తానని ప్రకటించారు. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ కార్యక్రమం రద్దు అయింది. హత్యాయత్నం కేసు నమోదు కావడంతో.. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ మోహన్ బాబు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కానీ మోహన్ బాబు అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. అ

పోలవరం ఏపీకి గేమ్‌చేంజర్

నదుల అనుసంధానంతో నీటి సమస్యకు చెక్.. రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్ట్ సరర్వనాశనం

పోలవరంపై అధికారులతో

సమీక్ష..సందర్శన

పోలవరం, అమరావతి రెండు కళ్లు

సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

ఏలూరు,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): ఆంధ్ర ప్రదేశ్ విభజన తరువాత పోలవరం, అమరావతి రెండు కళ్లు అని.. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన సీఎం అనంతరం మీడియాతో మాట్లాడుతూ... రివర్స్ టెండరింగ్ పేరుతో అప్పటి కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చి బయటకు పంపేశారని.. అప్పటి కాంట్రాక్టర్‌ను మార్చి రాటిఫికేషన్‌కు పంపించారు దుర్మార్గులు అంటూ ఆగ్ర హం వ్యక్తం చేశారు. వారి అవినీతి, కుట్ర, అనుభవ రాహిత్యం వలన అంతా నాశనం చేశారన్నారు. దీంతో ఐదేళ్ల పోలవరం వెనకబడిందన్నారు. పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి లైఫ్ లైన్ అవుతుందన్నారు. గొల్లపల్లి, బనకచర్లకు మూడు దశల్లో అనుసంధానం చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా పోలవరం నిర్మాణ పనులపై అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలవరంకు పనులకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు అధికారులు వెల్లడించారు. అనంత రం ఆయన మీడియాతో మాట్లాడుతూ..నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలో అన్ని జిల్లాలకు నీటి సమస్య లేకుండా చేయొచ్చని ఆయన అన్నారు. పోలవరం ఎంతో ప్రాముఖ్యత ఉన్న ప్రాజెక్టు.. 2014-19 మధ్య రేయింబవళ్ళు పని చేశామని ఆయన అన్నా రు. టీడీపీ హయాంలో 72శాతం పనులు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. 2019లో ప్రభుత్వం మారిన వెంటనే కాంట్రాక్టర్లను మార్చారని, రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టు ను నాశనం చేసారన్నారు. కుట్ర, కుతంత్రాలు, రాజకీయాలతో ప్రాజెక్టు సర్వ నాశనం చేసారని, 2020తర్వాత వచ్చిన వరదలతో గ్యాప్ 1 లో రెండు వందల మీటర్ల మేర అగాధాలు ఏర్పడ్డాయని, వైబ్రో కాంపాక్షన్ ద్వారా ఇసుకతో ఆగాధాలు పూడ్చి పనులు చేయాలన్నారు. ప్రాజెక్టు నిర్లక్ష్యం చేయడం వల్ల 2,400 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందని, పోలవరం 2026అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంతో ఉన్నామన్నారు సీఎం చంద్రబాబు. ఎప్పుడెప్పుడు ఏ పని చేయాలనే విషయంలో అధికారులు పూర్తి క్లారిటీతో ఉండాలి..ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని ఆయన అధికారులకు సూచిం చారు. టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యేదని, పట్టిసీమ లేకుండా ఉంటే కృష్ణ డెల్టా ఎడారిగా మారేదన్నారు. ఒక వ్యక్తి అలసత్వానికి పోలవరం ఒక నిదర్శనమని, నాశనం అయినా ప్రాజెక్టు ను గాడిలో పెట్టడమే కాకుండా పూర్తి చేయడం లక్ష్యమన్నారు సీఎం చంద్రబాబు. తెలిసి చేసినా , తెలియక చేసినా తప్పు తప్పే అని చంద్రబాబు అన్నారు.ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కూడా రాష్ట్రానికికి నీటి సమస్య ఉందదని తెలిపారు. చైనాలో ఉండే త్రీ జాగాజ్జెస్ డ్యాం కంటే పోలవరం ఎత్తయిన ప్రాజెక్టు అని చెప్పుకొచ్చారు. 2014లో తెలంగాణాలోని ఏడు మండలాలు ఇస్తేనే ప్రమాణం చేస్తానంటే, కేంద్రం ఆ మండలాలను విలీనం చేశారని తెలిపారు. అప్పట్లో దయాఫ్రం వాల్‌ను460 కోట్లతో బావర్ సంస్థ నిర్మించిందని.. మొత్తం మీద 72 శాతం పనులు

చేశామన్నారు. 30 సార్లు పోలవరం వచ్చానని.. అలాగే 80 సార్లు వర్చువల్‌గా రివ్యూ చేసినట్లు తెలిపారు. అటువంటి ప్రాజెక్టును వైసీపీ సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. 2020లో కాపర్ డ్యాం గ్యాప్‌ను కట్టకపోవడంతో వరద వలన దయాఫ్రం వాల్ దెబ్బతిందని.. ఇప్పుడు డీ వాల్ కట్టాలంటే రూ.2400 కోట్లు అదనంగా అవుతుందన్నారు. రూ.440 కోట్లు అప్పటి డి వాల్‌కు అయ్యిందని.. కేంద్రం పోలవరంకు ఇచ్చిన నిధులను మళ్ళించారన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి సివిల్ వర్క్ 71.3 శాతం తాము చేస్తే, వారు కేవలం 3.5 శాతం మాత్రమే చేశారని వెల్లడించా రు. రూ.12,150 కోట్లను మొదటిదశ గా కేంద్రం మంజూరు చేసిందని.. రూ.2150 కోట్లు నిధులను విడుదల చేశారన్నారు. ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని.. పనులను వేగవంతం చేయనున్నామన్నారు. 'వచ్చే ఏడాది జనవరి 2 న దయాఫ్రం వాల్ పనులు ప్రారంభిస్తాం.. 2026 మార్చి నాటికి పూర్తవుతాయని అధికారులు అంటున్నారు. 2025 డిసెంబర్ నాటికి దయాఫ్రం వాల్ నిర్మాణం జరగాలి అని అంటున్నా.. 2027 నాటికి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేస్తామంటున్నారు. ఇంకా ముందే పూర్తి చేయాలని అధికారులకు చెప్పా. 2026 నాటికి నీటిని నిల్వ చేసే పరిస్థితి రావాలని అంటున్నాను. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజ్‌ను 2026 నాటికి పూర్తి చేస్తాం. ప్రాజెక్టును 2026 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నదుల అనుసంధానం జరగాల్సి ఉంది. ఇతర రాష్ట్రాలతో కొంత వివాదాలు ఉన్నాయి.. వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం' అని తెలిపారు. 'మంచి చేసే వారితో పాటు చెడు చేసేవారిని గుర్తుంచుకోవాలి. విధ్వంసం చేశారు.. చూస్తుంటే చాలా బాధ అనిపిస్తుంది. 2019తరువాత కూడా టీడీపీ అధికారంలో ఉంటే 2021నాటికి ప్రాజెక్టు పూర్తయ్యేది. ఒక వ్యక్తి మూర్ఖత్వానికి , రాక్షసత్వానికి ప్రాజెక్టు బలయ్యింది. నాశనం చేసిన ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను దేవుడు నాకు అప్పగించింది. అయిదేళ్ల కాలంలో ప్రాజెక్టు పనులు చేయకపోవడం వలన రూ.15 వేల కోట్ల వరకు నష్టం వచ్చి ఉంటుంది. ప్రాజెక్టు పూర్తయితే, ఆ లాభం కూడా వచ్చి ఉండేది. అది కూడా నష్టపోయారు. హైదరాబాద్ ఆదాయం వలన సరాసరి ఆదాయంలో తెలంగాణ దేశంలో మొదట స్థానంలో ఉంది.

పోలవరంపై చంద్రబాబు అబద్దాలు

మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు

గుంటూరు,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): పోలవరం ప్రాజెక్టు విషయంలో మరోసారి కూటమి సర్కార్.. వైసీపీ మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది.. పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన సీఎం చంద్ర బాబు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. గత ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించిన నేపథ్యంలో.. మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు కౌంటర్ ఎటాక్‌కు దిగారు.. పోలవరం పర్యటన తర్వాత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగించాయి.. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు, అనేక అబద్దాలు చెబుతున్నారు.. అసలు పోలవరాన్ని ప్రారంభించింది కట్టాలనుకున్నది దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని.. కానీ, పోలవరాన్ని తానే కడుతున్నట్లుగా చంద్రబాబు కథలు చెబుతున్నారు.. కేంద్రం కట్టాల్సిన ప్రాజెక్టుని, బతిమిలాడి మేం కడతామని చెప్పి తీసుకున్నారు? ఇది చారిత్రాత్మక తప్పిదం అంటూ ఫైర్ అయ్యారు.. స్పిల్ వే గేట్లు కూడా అమర్చామని అబద్ధం చెపుతున్నారు.. ఈ అబద్దాలు వింటే ప్రజలు నవ్విపోతారు.. స్పిల్ వే పూర్తి చేసింది వైసీపీ, స్పిల్ వే గేట్లు పెట్టింది వైసీపీ.. ఒక రేకు తీసుకువచ్చి అక్కడ పెడితే, స్పిల్ వే గేట్లు అమర్చినట్లు కాదు అని హితవు చెప్పారు అంబటి రాంబాబు.. వైసీపీ చేసిన పనిని, మీరు చేసినట్లుగా చెబుతున్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అంతర్జాతీయ సైంటిస్టుల బృందం వచ్చింది.. 2014 ? 19 మధ్య పోలవరం కట్టడంలో తప్పులు జరిగాయని, అంతర్జాతీయ నిపుణుల కమిటీ తేల్చిందన్నారు. అసలు, డయాఫ్రమ్ వాల్ కొట్టకుపోవడానికి కారణాలేంటి..? కాపర్ డ్యామ్‌లు కట్టకుండా, డయాఫ్రంవాల్ కట్టడం చారిత్రాత్మక తప్పిదం అన్నారు. మీరు చేసిన తప్పిదం వల్లే మళ్లీ 900 కోట్లతో డయాఫ్రం వాల్ కట్టాల్సి వస్తుంది.. దీనికి బాధ్యుడు చంద్రబాబు అని వ్యాఖ్యానించారు.. అయితే, పచ్చి అబద్దాలు ఆడే ప్రయత్నం చంద్రబాబు చేశారని దుయ్యబట్టారు.. టీడీపీ, చంద్రబాబు అసమర్థత, అవగాహన రాహిత్యం వల్లే పోలవరం ప్రాజెక్టు దెబ్బతిందన్న ఆయన.. నదిని డైవర్ట్ చేయకుండా ఏ దేశంలో నైనా ప్రాజెక్టులు కడతారా..? అని నిలదీశారు.. వేరే దేశాల్లో అయితే ఇలాంటి తప్పులకు ఉరి శిక్షలు వేస్తారు అని హెచ్చరించారు అంబటి రాంబాబు. గతంలో పోలవరంలో అవినీతి జరిగిందని ప్రధాని నరేంద్ర మోడీయే చెప్పారని వ్యాఖ్యానించారు అంబటి.. పోలవరాన్ని ఏటీఎం కింద వాడుకుంటున్నారని చంద్రబాబుపై మోడీ ఆరోపించారు? పోలవరానికి నిధులు తెస్తుంటే, పొత్తుల పేరుతో వచ్చే నిధులకు అడ్డం పడ్డారు..

పేర్ని నాని సతీమణి ముందస్తు బెయిల్

విచారణ 19కి వాయిదా

విజయవాడ,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ ఈనెల 19కి వాయిదా పడింది. 185 టన్నుల రేషన్ బియ్యాన్ని మాయం చేశారనే అభియోగాలపై పేర్ని నాని సతీమణి జయసుధపై మచిలీపట్నం తాలుకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో పోలీసులు అరెస్టు చేయకుండా తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ ఆమె గత శుక్రవారం జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ పిటిషన్‌ను తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టుకు జిల్లా జడ్జి బదిలీ చేశారు. కాగా, నేడు విచారణ చేపట్టిన న్యాయస్థానం పోలీసుల నుంచి సీడీ ఫైల్ రాకపోవటంతో విచారణను ఈనె 19కి వాయిదా వేసింది. అయితే గత వారం రోజులుగా పేర్ని నాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. ఆయన కుటుంబ సభ్యుల కోసం బందరు పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. నాని సన్నిహితుల కాల్ డేటాను సైతం పోలీసులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

కొడాలి, వల్లభనేని ఆచూకీ చెబితే బహుమానం

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న

విజయవాడ,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): కనిపించకుండా పోయిన వైసీపీ నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీల ఆచూకీ తెలిపితే రూ.1,116 బహుమతిగా ఇస్తానని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటివరకూ రెచ్చిపోయిన వారిద్దరూ సైలెంట్ అయిపోయారని ఆయన అన్నారు. వైసీపీ అధినేత జగన్ విధానాలు, పోకడలు నచ్చకే ఆ పార్టీని అనేక మంది నేతలు వీడుతున్నట్లు చెప్పారు. మరికొన్ని రోజుల్లో వైసీపీ ఖాళీ అవ్వడం ఖాయమని బుద్దా వెంకన్న జోస్యం చెప్పారు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి హాజరుకాని 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రతినెలా వారు రూ.1.75 లక్షల జీతం తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత జీతం తీసుకుంటున్నా వారు ప్రజల గురించి ఏ ఒక్కరోజూ మాట్లాడలేదన్నారు. అసెంబ్లీకి హాజరుకాని వైసీపీ ఎమ్మెల్యేలను మేకలుగా పరిగణిస్తామని, వైసీపీలో 11మేకలు ఉన్నాయని, అవి ప్రజాధనాన్ని శుభ్రంగా మేస్తున్నాయని బుద్దా ఎద్దేవా చేశారు. వాటిలో పెద్ద మేక ఎప్పుడు ఏం మాట్లాడుతుందో తెలియదని, గతంలో సీఎంగా పనిచేసిన ఆ వ్యక్తికి ప్రజలు తగిన బుద్ధి చెప్పటంతో బెంగళూరుకు పారిపోయాడని ఆయన విమర్శించారు.

చంద్రబాబుతో పవన్ భేటీ

పలు కీలక అంశాలపై చర్చ

నాగబాబుకు కేటాయించే

శాఖపై కసరత్తు

అమరావతి,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): ఏపీ సీఎం చంద్రబాబుతో పవన్ భేటీ అయ్యారు. పలు కీలక అంశాలపై ఈ చర్చలో ప్రస్తావనకు వచ్చినట్టు తెలుస్తోంది. మరోవైపు నాగబాబును మంత్రి వర్గంలోకి తీసుకో వాలని నిర్ణయించిన నేపథ్యంలో ఆయన కు కేటాయించే శాఖలపై కూడా ఈ భేటీలో చర్చించినట్టు తెలుస్తోంది. చంద్ర బాబుతో జరిగిన భేటీలో ప్రధానంగా పవన్ కళ్యాణ్ శాఖకు సంబంధించి అంశాల్లో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. త్వరలో జరిగే సహకార సంఘాల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. రాజ్యసభ ఎన్నికలు పూర్తవడం, కొత్త సభ్యులు కొలువుదీరిన నేపథ్యంలో నాగబాబును మంత్రి వర్గంలోకి తీసుకోవాలనే నిర్ణ?యంపై ఈ భేటీలో చర్చించినట్టు తెలుస్తోంది.

లక్షల్లో ఆధార్ లేని చిన్నారులు

ఏపీవ్యాప్తంగా 12లక్షల మంది గుర్తింపు

నేటి నుంచి అంగన్‌వాడీల్లో ఆధార్ క్యాంపులు

అమరావతి,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): ఆంధ్ర ప్రదేశ్‌లో పెద్ద సంఖ్యలో చిన్నారులకు ఆధార్ కార్డులు లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో డిసెంబర్ 3, 4 వారాల్లో ఇందుకోసం స్పెషల్ క్యాంపులు నిర్వహిం చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆధార్ కార్డులు లేని చిన్నారులు అందరికి నమోదు చేసేందుకు డిసెంబర్ 17 నుంచి 2 వారాల పాటు ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహించాల ని నిర్ణయించారు. ఏపీలో ఆధార్ నమోదు కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపులతో పూర్తి స్థాయి ఫలితాలు రాకపోవడంతో మరికొన్ని రోజుల పాటు గ్రామ, వార్డు సచివాలయాల్లో క్యాంపులను కొనసాగించాలని నిర్ణయిం చారు. ఈ ఏడాది నవంబర్‌లో నిర్వహించిన క్యాంపుల్లో కొందరి వివరాలను నమోదు చేశారు. ఈ క్యాంపుల తర్వాత కూడా మరో 12లక్షల మందికి ఆధార్ కార్డులు లేవని తెలియడంతో పూర్తి స్థాయిలో ఆధార్ నమోదు పూర్తి చేయాలని నిర్ణయించారు.డిసెంబర్ 17వ తేదీ మంగళవారం నుంచి 20వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా క్యాంపుల్ని సచివాలయాల

పరిధిలో నిర్వహిస్తారు. డిసెంబర్ 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మరోసారి అంగన్ వాడీ కేంద్రాల్లో ఆధార్ నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరిని ఆధార్ పరిధిలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాలకు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్‌లో నిర్వహించిన క్యాంపుల్లో కేవలం 64,441మందిని మాత్రమే నమోదు చేశారు. ఇంకా దాదాపు 11లక్షల మంది ఆధార్‌కు దూరంగా ఉ న్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఆధార్ నమోదు క్యాంపుల్ని అంగన్ వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తారు. ఆధార్ నమోదు క్యాంపుల కోసం ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహిస్తున్నందున సిబ్బందికి అదనపు విధుల విషయంలో మినహాయింపు ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన వారి నుంచి ఆరేళ్ల లోపు వయసున్న ప్రతి ఒక్కరిని ఆధార్ నమోదు చేయాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పంచాయితీ సెక్రటరీ గ్రేడ్ 6, డిజిటల్ అసిస్టెంట్లను ఆధార్ క్యాంపులకు కేటాయించాలని సూచించారు.జిల్లాల వారీగా చూస్తే కర్నూలులో 10694, ప్రకాశంలో 82369, అనంతపురంలో 75287, అల్లూరి సీతారామజు జిల్లాలో 72259, తిరుపతిలో 63,381, ఎస్సీఎస్సార్ నెల్లూరులో 62,847, పల్నాడులో 52,407, తూర్పు గోదావరిలో 49,189, ఏలూరులో 43,524, శ్రీ సత్యసాయిలో 43,355, శ్రీకాకుళంలో 38,321, వైఎస్సార్ జిల్లాలో 38,547, ఎన్టీఆర్ జిల్లాలో 36,577, గుంటూరులో 36,321, నంద్యాలలో 34,660, అనకాపల్లిలో 31,422, కృష్ణాలో 31,421, బాపట్లలో 31,386, అన్నమయ్యలో 28,528, కోనసీమలో 27,452, పార్వతీపురంలో 26,139, చిత్తూరులో 27,859, విజయనగరంలో 25,666, పశ్చిమలో 25,423, విశాఖలో 18,990మంది ఆధార్ కార్డులు లేవని గుర్తించారు.

ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

భోగివరకు ఆలయాల్లో తిరుప్పావై ప్రవచనాలు

తిరుమల,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): ఆలయాల్లో ధనుర్మాసం ప్రారంబం అయ్యింది. ప్రతిరోజూ వైష్ణవాలయాల్లో గోదాదేవి పాశు రాలు పఠిస్తారు. వణికిస్తున్న చలిలో ప్రజలంతా ఉదయాన్నే లేచి తలస్నానమాచరించి ధనుర్మాస పూజలు ప్రారంభించారు. వైష్ణవాలయాల్లో పాశు రాలు జపించి గోదాదేవికి ప్రత్యేక పూజలు చేశా రు. ధనుర్మాసం భోగి పండగ వరకు ఉంటుంది. రోజూ గోదాదేవికి భక్తులు పూజలు చేస్తారు. ఆఖరి రోజున అంటే భోగి పండగ నాడు గోదాశ్రీరంగనాథుల కల్యాణం నిర్వహించి పూజను ముగిస్తారు. మధ్యలో వచ్చే ముక్కోటి ఏకాదశి నాడు ఉపవాస దీక్షలు చేస్తారు. అది ఈసారి డిసెంబర్ 26న వచ్చింది.సంక్రాంతి వేడుకలు ప్రారంభానికి సూచికగా ధనుర్మాసనం ప్రారంభం రోజునే నెల గంట మోగుతుంది. ఇవాళ్టి నుంచే గ్రామాల్లో హరిదాసుల కీర్తనలు వినిపిస్తాయి. దూడూ బసవన్న విన్యాసాలు కనిపిస్తాయి. ఇంటి ముంగిట రంగవల్లులు దర్శనమిస్తాయి. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే వరకు కాలాన్ని ధనుర్మాసంగా చెబుతారు. ఈ నెలలో సూర్యుడు ధనుస్సులోకి ప్రవేశిస్తాడు దాన్ని సూచించేలా ఆలయాల్లో గంటను మోగిస్తారు. దీన్నే నెల గంట అంటారు. అప్పటి నుంచి ప్రతి రోజూ వైష్ణవ ఆలయాల్లో వేకువ జామున 4గంటల నుంచి పూజలు చేస్తారు. తిరుమలలోని వెంకటేశ్వర స్వామి ఆల యం, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో కూడా ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. యాదగిరిగుట్ట ఆలయంలో ఉదయం నుంచి 30 రోజుల పాటు ఉదయం 5 గంటలకు తిరుప్పావై నిర్వహిస్తారు. జనవరి 13న గోదా కళ్యాణం, 14 న ఒడిబి య్యం కార్యక్రమంతో జరగుతుంది. తిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఏడాది పొడవునా సుప్రభాత సేవను తెల్లవారుజామున సమర్పించినప్పటికీ ఈ నెల రోజుల పాటు మా త్రం సుప్రభాతం కాకుండా తిరుప్పావై పారాయ ణం చేస్తారు. తనను తాను ద్వాపర యుగానికి చెందిన శ్రీదేవి చిన్న విగ్రహం పక్కనే ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి వక్షస్థలంపై ధనుర్మాసం చివరి వరకు బంగారు చిలుకను అలంకరిస్తారు.

శ్రీశైలంలో ఘనంగా

స్వర్ణరథోత్సవం

మల్లికార్జున స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు

శ్రీశైలం,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా లోకాకళ్యాణార్థం శ్రీస్వామి అమ్మవారికి దేవస్థానం ఈవో శ్రీనివాసరావు స్వర్ణరథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా వేకువజామునే శ్రీమల్లికార్జున స్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించారు. అనంతరం స్వర్ణ రథోత్సవంలో ఆశీనులైన శ్రీస్వామి అమ్మవారికి అర్చకస్వాము లు ప్రత్యేక పూజలు చేసి కర్పూర హారతులిచ్చారు. స్వర్ణరథాన్ని ఆలయ మాడవీధులలో రాజగోపురం, హరిహరరాయ గోపురం, బ్రహ్మానందరాయ గోపురం, శివాజీ గోపురం మీదుగా మాడవీధులలో భక్తుల కోలాహలం నడుమ కోలాటాలు, గిరిజనుల నృత్యాలు మేళతాళాలతో వైభవంగా జరిగింది. స్వర్ణరథోత్సవంలో వందలాదిగా స్థానికులు, భక్తులు తరలివచ్చి స్వర్ణరథోత్సవం తిలకించారు. స్వర్ణరథంలో ఆశీనులైన శ్రీస్వామి అమ్మవారు మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. అయితే ప్రతీమాసం ఆరుద్ర నక్షత్రం రోజు ఈ స్వర్ణరథోత్సవాన్ని నిర్వహిస్తామని ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

నేడు ఎయిమ్స్ స్నాతకోత్సవం

ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ముర్ము

విజయవాడ,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఏపీలో పర్యటించనున్నారు. ఉదయం రాష్ట్రానికి రానున్న రాష్ట్రపతి అదే రోజు సాయంత్రం హైదరాబాద్‌కు బయలుదేరతారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం, ఉ దయం 8.35 గంటలకు రాష్ట్రపతి ముర్ము ఢిల్లీ నుంచి విజయవాడకు బయలు దేరతారు. ఉదయం 11.30 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం 12.05 గంటలకు మంగళగిరి ఎయిమ్స్‌లో స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరువుతారు. ఇందులో భాగంగా 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు, నలుగురు విద్యార్థులకు బంగారు పతకాల బహూకరిస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం రాష్ట్రపతి విజయవాడ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి హైదరాబాద్‌కు ప్రయాణమవుతారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎయిమ్స్ మంగళగిరి పరిసరాల చుట్టూ పోలీసు పహారా ఏర్పాటు చేశారు.

దక్షిణ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

ఎపికి మూడ్రోజులపాటు వర్ష సూచన

అమరావతి,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): దక్షిణ మధ్య బంగాళాఖా తంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మూడురోజులపాటు ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. వాతావరణ శాఖ అధికారుల వివరాల మేరకు ఆగ్నేయ బంగాళాఖాతంలోని ఉపరితల ఆవర్తనం ప్రభావంతో సోమవారం ఉదయం దక్షిణ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తు వరకు వరకు విస్తరించింది. తరువాత రెండు రోజులలో బాగా గుర్తించబడిన అల్పపీడనంగా బలపడి పశ్చిమ-వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశముంది. పలుచోట్ల ఈశాన్య గాలులు వీస్తాయి. వీటి ఫలితంగా ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలలో, దక్షిణ కోస్తా, రాయలసీమలోనూ ఈ మూడు రోజులపాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

ఎలాంటి విపత్తులనయినా ఎదుర్కొంటాం

హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

అమరావతి,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎటువంటి ప్రకృతి విపత్తులు సంభవించినా ఎదుర్కొనేందుకు పూర్తిగా సన్నద్ధం అవుతున్నట్లు ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు. విజయవాడను బుడమేరు వరదలు ముంచెత్తినప్పుడు ఎన్ఐడీఎమ్, ఎన్టీఆర్ఎఫ్ బృందాలు ద్వారా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని ఆమె చెప్పారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరు లోని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సౌత్ క్యాంపస్‌ను హోంమంత్రి అనిత సందర్శించారు. రాష్ట్రంలో విపత్తు రిస్క్ తగ్గింపుపై మూడ్రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశంపై వివిధ శాఖల అధికారులకు మూడ్రోజులపాటు అవగాహన కల్పించనున్నారు. బుడమేరు వరదలు, హుద్ హుద్ తుపాను, ఇతర విపత్తులను సీఎం చంద్రబాబు సారథ్యంలో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని హోంమంత్రి అనిత చెప్పారు.

సంగీత ప్రపంచంలో ధృవతార

జాకీర్ హుస్సేన్ మరణంపై ప్రముఖుల నివాళి
వాహ్ తాజ్ ..ప్రకటనతో మరింత చేరువ

న్యూఢిల్లీ,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): తబలా ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ (73) తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపై ప్రధాని మోదీ తదితర ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ... సంతాపం తెలియజేశారు. జాకిర్ హుస్సేన్ మరణం చాలా బాధాకరమని పేర్కొన్నారు. శాస్త్రీయ సంగీత ప్రపంచంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన నిజమైన మేధావి అని కొనియాడారు. జాకిర్ హుస్సేన్ మరణం తీవ్ర బాధను కలిగిస్తోంది. భారతీయ శాస్త్రీయ సంగీత ప్రపంచంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన నిజమైన మేధావిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారు. తన అసమానమైన ప్రతిభతో లక్షలాది మందిని ఆకర్షించారు. తబలాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుతెచ్చారు. భారతీయ శాస్త్రీయ సంప్రదాయాలను ప్రపంచ సంగీతంతో మిళితం చేసి సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా మారారు. ఆయన ప్రదర్శనలు ఎన్నోతరాల సంగీత విద్వాంసులతో పాటు ఎంతోమంది సంగీతప్రియుల్లో కూడా స్ఫూర్తినింపాయి. జాకిర్ హుస్సేన్ కుటుంబంతో పాటు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులకు నా సానుభూతి అని ప్రధాని మోదీ సంతాపం తెలిపారు.

జాకిర్ హుస్సేన్.. భారతీయ శాస్త్రీయ సంగీతంలో మహోన్నత వ్యక్తి. ఆయన అద్భుతమైన సంగీత ప్రదర్శనలు తరతరాల సంగీత ప్రియులకు స్ఫూర్తినిచ్చాయి. ఆయన వారసత్వం సంగీత ప్రపంచంపై ప్రభావం చూపడంతో పాటు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 'ప్రఖ్యాత సంగీత విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయన మరణం దేశానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది అభిమానులకు తీరని నష్టం. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి అని బెంగాల్ సిఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. జాకిర్ హుస్సేన్ సంగీతం ఎప్పటికీ హృదయాల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. ఆయన మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. 'పద్మ విభూషణ్ జాకిర్ హుస్సేన్ మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి. ఆయన కుటుంబానికి ఈ లోటును తట్టుకొనే ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. ప్రఖ్యాత తబలా విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ (73) కన్నుమూశారు. రక్తపోటు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన రెండు వారాల క్రితం శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆసుపత్రిలో చేరారు. పరిస్థితి విషమించడంతో ఐసీయూలో చికిత్స పొందారు. ఈక్రమంలోనే తుదిశ్వాస విడిచారు. తబలా మ్యాస్ట్రోగా ప్రఖ్యాతిగాంచిన జాకిర్ హుస్సేన్ 1951 మార్చి 9న ముంబయిలో జన్మించారు. ప్రముఖ తబలా వాయిద్యకారుడు అల్లారఖా పెద్ద కుమారుడైన జాకిర్‌హుస్సేన్ చిన్నప్పటి నుంచే తండ్రి బాటలో నడిచారు. ఈ క్రమంలో హిందుస్థానీ క్లాసికల్ మ్యూజిక్, జాజ్ ఫ్యూజన్‌లో నైపుణ్యం సాధించి తనదైన ముద్ర వేశారు. తొలుత ఆదివారం రాత్రి ఆయన చనిపోయినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అయితే ఆయన చనిపోలేదని, పరిస్థితి విషమంగా ఉందని, చికిత్స అందుతోందని కుటుంబ సభ్యులు తెలిపారు. తాజాగా ఆయన మరణాన్ని ధ్రువీకరించారు. 1990లో సంగీత్‌నాటక అకాడమీ అవార్డు, 2009లో గ్రామీ పురస్కారం అందుకున్నారు. 1988లో పద్మశ్రీ, 2002లో పద్మభూషణ్, 2023లో పద్మవిభూషణ్‌తో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను గౌరవించింది. జాకిర్ హుస్సేన్ భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. మొత్తంగా ఐదు గ్రామీ అవార్డులు గెలుచుకున్న ఆయన.. ఈ ఏడాది ప్రారంభంలో 66వ గ్రామీ అవార్డుల్లో మూడింటిని కైవసం చేసుకున్నారు. ఆరు దశాబ్దాల పాటు సాగిన సంగీత ప్రయాణంలో.. మన దేశంతోపాటు ఎంతో మంది అంతర్జాతీయ కళాకారులతో కలిసి పనిచేశారు. తబలా మ్యాస్టో జాకిర్ హుస్సేన్.. ఆరు దశాబ్దాల తన సుదీర్ఘ సంగీత ప్రయాణంలో ఎంతోమంది సంగీతప్రియులకు ఆరాధ్యమైన విద్వాంసుడు. శాస్త్రీయ సంప్రదాయాలను ప్రపంచ సంగీతంతో మిళితం చేసి సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా నిలిచిన కళాకారుడు. అయితే, చాలామందికి జాకిర్ హుస్సేన్ అంటే ఠక్కున గుర్తొచ్చేది మాత్రం 'వాహ్ తాజ్ అనే పదమే. దీంతోనే ఆయన సంగీతప్రియులకే కాకుండా యావత్ దేశంలోని ప్రతీ ఇంటికీ చేరువయ్యారు అనడంలో ఏ సందేహం లేదు..! అదే 1990ల్లో ఆయన నటించిన బ్రూక్‌బాండ్ తాజ్‌మహల్ టీ యాడ్. జాకిర్ హుస్సేన్ తబలా వాయిస్తుంటే చెవుల్లో తేనె పోసినట్లు ఉంటుందంటారు సంగీతప్రియులు. వర్షపు చినుకుల సవ్వడి నుంచి పరమశివుడి ఢమరుకం ధ్వని వరకు ప్రతి శబ్దాన్ని తన తబలపై ఆయన పునఃసృష్టి చేసేవారు. అందుకే ఆయన ప్రదర్శనను తిలకించే వీక్షకులంతా 'వాహ్ ఉస్తాద్' అంటూ కొనియాడేవారు. దీన్ని ఆధారంగా చేసుకొనే హిందుస్థాన్ థాంప్సన్ అసోసియేట్స్ కంపెనీ ఓ యాడ్ రూపొందించింది. అదే 'బ్రూక్‌బ్రాండ్ తాజ్ మహల్ టీ' యాడ్. ఇందులో ఆగ్రాలోని ప్రఖ్యాత కట్టడం తాజ్‌మహల్ ముందు జాకిర్ హుస్సేన్ కూర్చుని తబలా వాయిస్తుంటారు. 'తన కళను ఉత్తమంగా తీర్చుకునేందుకు ఈ మ్యాస్టో సాధన చేస్తారు. అలాగే తాజ్‌మహల్ టీని కూడా ఉత్తమంగా అందించేందుకు ఎన్నోరకాల నాణ్యతా పరీక్షలు చేశాం' అంటూ బ్యాక్‌గ్రౌండ్‌లో వాయిస్ వినిపిస్తుంది. వీడియోలో చివరగా ఆయన వాయిద్యానికి మైమర్చిపోయిన ఓ అమ్మాయి జాకిర్‌కు ఓ కప్పు టీ అందిస్తూ 'వాహ్ ఉస్తాద్' అని అంటుంది. దానికి ఆయన బదులిస్తూ 'వాహ్ ఉస్తాద్ కాదు.. వాహ్ తాజ్ అనండి' అని అంటారు. మరో యాడ్‌లో ఓ బాలుడితో కలిసి తబలా వాయిస్తూ ఉంటారు. బాలుడి ప్రతిభను మెచ్చి జాకిర్ 'వాహ్ ఉస్తాద్' అంటారు. దీనికి ఆ బాలుడు 'అరె హుజూర్ వాహ్ ఉస్తాద్ కాదు.. వాహ్ తాజ్ అనాలి' అని చెప్పడంతో వారిద్దరూ నవ్వులు చిందిస్తారు. ఈ యాడ్ అప్పటికీ, ఇప్పటికీ ప్రత్యేకమే..! అంతేనా ఈ ప్రకటనతో తాజ్‌మహల్ టీ బ్రాండ్‌కు దేశవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. ముఖ్యంగా మిడిల్‌క్లాస్‌ను అమితంగా ఆకట్టుకుంది. 1966లో ఈ తాజ్‌మహల్ టీని కంపెనీ కోల్‌కతాలో ప్రారంభించింది. తొలుత దీని ప్రచారం కోసం జాకిర్ హుస్సేన్‌ను

అనుకోలేదట. నటీనటులు జీనత్ అమన్, మాళవిక్ తివారీ వంటి వారు యాడ్‌లో కన్పించారు. అయితే అప్పట్లో కేఎస్ చక్రవర్తి అనే వ్యక్తి హిందుస్థాన్ థాంప్సన్ అసోసియేట్స్‌లో కాపీరైటర్‌గా పనిచేసేవారు. ఆయనకు తబలా వాయిద్యం అంటే చాలా ఇష్టం. అలా ఓసారి జాకిర్ హుస్సేన్ ప్రదర్శనను తిలకిస్తుంటే.. తాజ్ యాడ్‌కు ఆయన సరిగ్గా సరిపోతారని అనిపించిందట. అదే విషయాన్ని సంస్థ యాజమాన్యానికి చెప్పగా వారు జాకిర్‌ను సంప్రదించారు. ఈ యాడ్ కాన్సెప్ట్ ఆయనకూ నచ్చడంతో సొంత ఖర్చులతో శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ఆగ్రాకు వచ్చినట్లు అప్పట్లో కథనాలు వచ్చాయి. ఈ ప్రకటనలో నటించడం గురించి గతంలో జాకిర్ హుస్సేన్ ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. 'నా పేరు వినగానే 'వాహ్ తాజ్' అని చాలామంది చెబుతారు. సాధారణంగా బాలీవుడ్ మ్యూజిక్‌తో పోలిస్తే శాస్త్రీయ సంగీతానికి ఆదరణ కాస్త తక్కువే. శాస్త్రీయ కళాకారులను కూడా అంతగా ఎవరూ గుర్తుపెట్టుకోరు. ప్రజలకు చేరువయ్యేందుకు మాలాంటివారికి ఏదో ఒక వేదిక కావాలి. 'తాజ్ టీ' నాకు అలాగే ఉపయోగపడింది. ఆ యాడ్‌లో నేను కన్పించింది 30 సెకన్లే అయినా.. నన్ను చాలామంది గుర్తుపట్టేలా చేసింది. నేను ఎవరనే ఆసక్తిని మరింత పెంచిందని జాకిర్ ఆనాడు చెప్పారు.

జాకీర్ హుస్సేన్ ప్రతిభతో 'తబలా వాయిద్యం విశ్వవ్యాప్తం': ప్రధాని మోదీ

తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. భారత సంప్రదాయ సంగీతంలో విప్లవం తీసుకువచ్చిన ఓ జ్ఞానిగా ఉస్తాద్ జకీర్ హుస్సేన్‌ను గుర్తు చేసుకుంటామన్నారు. ప్రధాని మోదీ తన ట్విట్టర్‌లో స్పందిస్తూ.. లెజెండరీ మ్యాస్ట్రో జకీర్ హుస్సేన్ మృతి బాధకు గురి చేసిందన్నారు. తబలా వాయిద్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన సంగీత కళాకారుడు అని పేర్కొన్నారు. తన తబలా మ్యూజిక్‌తో లక్షలాది మంది అభిమానుల్ని ఆకట్టుకున్నట్లు చెప్పారు. భారతీయ క్లాసికల్ సంప్రదాయాలను.. గ్లోబల్ మ్యూజిక్ తో సమ్మిళితం చేసి.. సాంస్కృతిక ఐకమత్యాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు. జాకీర్ హుస్సేన్ ఇచ్చిన ప్రదర్శనలు.. రసభరిమైన బాణీలు.. రాబోయే తరాలకు చెందిన మ్యూజిక్ లవర్స్‌ను ప్రేరేపిస్తూనే ఉంటాయన్నారు. జాకీర్ కుటుంబసభ్యులు, స్నేహితులు, ప్రపంచ సంగీత లోకానికి సంతాపం చెబుతున్నట్లు మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు.

జైపూర్‌లో కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో గ్యాస్ లీక్

అపస్మారక స్థితికి చేరుకున్న పలువురు విద్యార్థులు

జైపూర్,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని ఒక కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో గ్యాస్ లీక్ అయింది. దీంతో చాలా మంది విద్యార్థులు అపస్మారక స్థితికి చేరుకున్నారు.ఈ విషయం ప్రభుత్వం దృష్టికి చేరుకోవడంతో వెంటనే రంగంలోకి దిగిన గ్రేటర్ మేయర్ సౌమ్య గుర్జార్ చర్యలు తీసుకున్నారు. ఉత్కర్ష్ కోచింగ్ సెంటర్ భవనానికి సీలు వేశారు. ప్రమాదం ఎలా జరిగిందో కార్పొరేషన్ బృందం ఆరా తీస్తోంది. కోచింగ్ సెంటర్ నిర్వహణలో అనేక లోపాలున్నట్లు కార్పొరేషన్ బృందం గుర్తించింది. గోపాల్‌పురా ప్రాంతంలోని రిద్ధి సిద్ధిలో ఉంది ఈ కోచింగ్ సెంటర్. ఉత్కర్ష్ కోచింగ్ సెంటర్‌లో అకస్మాత్తుగా కొంతమంది విద్యార్థులు తరగతి గదిలోనే స్పృహతప్పి పడిపోవడంతో కలకలం రేగింది. తరగతి గదిలో దుర్వాసన వ్యాపించడంతో 10 మందికి పైగా విద్యార్థుల ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించింది. విద్యార్థుల పరిస్థితి చూసి వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించారు. విద్యార్థులను తరగతి గది నుంచి బయటకు తీసి సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.సమాచారం మేరకు ఆదివారం సాయంత్రం 6.45 గంటల ప్రాంతంలో పిల్లలు కోచింగ్ క్లాస్‌లో కూర్చుని చదువుకుంటున్నారు. అకస్మాత్తుగా ఏసీ లోపల నుంచి గ్యాస్ లీక్ అయి.. దుర్వాసనతో ఉన్న వాయువు గదిలో వ్యాపించింది. ఈ దుర్వాసనతో విద్యార్థుల ఆరోగ్యం క్షీణించింది. దీంతో కోచింగ్ యాజమాన్యం వెంటనే 108కి సమాచారం అందించింది. 108 అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులందరినీ సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం విద్యార్థుల పరిస్థితి మెరుగ్గా ఉందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం అందరూ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఇతర పిల్లలు కూడా తరగతి గదిలో కూర్చున్నారు, వారిలో 10 మంది ఆరోగ్యం క్షీణించింది. తరగతులు జరుగుతున్న సమయంలో స్టూడెంట్స్ కు ఈ పరిస్థితి ఎదురైంది. విద్యార్థులు ఒక్కసారిగా స్పృహతప్పి పడిపోవడంతో అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఈ విషయం తెలిసి కోచింగ్ సెంటర్ వెలుపల భారీగా జనం గుమిగూడారు. విద్యార్థులు నడిచే స్టేజ్ లో కూడా లేకపోవడంతో అంబులెన్స్ వద్దకు వారిని ఎత్తుకుని చేర్చినట్లు తెలుస్తోంది.ప్రమాద వార్త తెలియగానే జైపూర్ గ్రేటర్ మేయర్ సౌమ్య గుర్జార్ ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదం ఎలా జరిగిందన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. విచారణ బృందాన్ని కూడా ఏర్పాటు చేశారు.

రాజ్యాంగ పరిక్షణకు తీసుకున్న చర్యలేవీ?

నెహ్రూను విమర్శించడం ఎంతవరకు సబబు
రాజ్యసభలో చర్చలో మల్లిఖార్జున ఖర్గే

న్యూఢిల్లీ,డిసెంబర్16 (ఋషి ప్రతినిధి): రాజ్యసభలో రాజ్యాంగంపై వాడీవేడి చర్చ కొనసాగింది. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై విమర్శలు చేసిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, భాజపాపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విరుచుకుపడ్డారు. నిర్మలా సీతారామన్ జేఎన్‌యూ నుంచి పట్టభద్రురాలు, ఆర్థిక నిపుణురాలు కావొచ్చు గానీ.. ఆమె చర్యలు మాత్రం బాగాలేవంటూ విమర్శించారు. 'భాజపా విభజన సూత్రాన్ని నమ్ముతోంది. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం కావాలి. భాజపా పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. నెహ్రూ, ఇందిరాగాంధీలను భాజపా కించపరుస్తోంది. దేశం కోసం భాజపా ఎప్పుడూ పోరాటం చేయలేదు. అలాంటి వ్యక్తులు నెహ్రూ గురించి మాట్లాడటం విడ్డూరం. రాజ్యాంగానికి భాజపా అనుకూలమా? వ్యతిరేకమా? ప్రాథమిక సమస్యల పరిష్కారానికి భాజపాకు ఆసక్తిలేదు అంటూ విమర్శలు చేశారు.. జాతీయ జెండా, రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించని వారు.. రాజ్యాంగంపై మాకు పాఠాలు చెబుతున్నారు. అవాస్తవాలతో దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. గోబెల్స్ కంటే కూడా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఆహార భద్రత చట్టం కొవిడ్ సమయంలో పేదలను ఆదుకొంది. రాజ్యాంగం బలోపేతానికి ప్రధాని ఏం చర్యలు తీసుకున్నారు? ఏం సాధించామో ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి' అన్నారు. 'మనుస్మృతి ఆధారంగా లేదని రాజ్యాంగాన్ని ఆరెస్సెస్ వ్యతిరేకించింది. రాజ్యాంగాన్ని, జాతీయ జెండాను వారు అంగీకరించలేదు. 2002 జనవరి 26న తొలిసారి ఆరెస్సెస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎగురవేయాల్సిన తప్పనిపరిస్థితి ఎదురైంది. ప్రధాని నరేంద్ర మోదీ అవాస్తవాలు చెబుతున్నారు. ప్రజలకు రూ.15లక్షలు చొప్పున వేస్తానని అవాస్తవాలు చెప్పారు. రాజ్యాంగాన్ని బలోపేతం చేసేందుకు గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేశారు? 1971లో పాకిస్థాన్‌ను భారత్ ఓడించి తూర్పుపాకిస్థాన్‌కు విముక్తి కల్పించిన రోజును విజయ్ దివస్‌గా చేసుకొంటున్నాం. బంగ్లాదేశ్‌లో మైనార్టీలను ఆదుకోవడంలో ఇందిరా గాంధీని భాజపా నేతలు స్ఫూర్తిగా తీసుకోవాలి' అని సూచించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యసభలో చర్చ మొదలయ్యింది.

వయోట్‌ను అతలాకుతలం చేసిన తుపాను
300మందికి పైగా గాయాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (ఋషి ప్రతినిధి): హిందూ మహాసముద్ర ద్వీపసమూహమైన మయోట్‌ను అత్యంత శక్తిమంతమైన తుపాను అతలాకుతలం చేసింది. ఈ తుపాను ధాటికి వేల సంఖ్యలో ప్రజలు మరణించి ఉంటారని స్థానిక మీడియా అంచనా వేసింది. ఆగ్నేయా హిందూ మహాసముద్రంలో ఏర్పడిన చిడో తుపాను గత రాత్రి మయోట్‌ను తాకింది. ఆ సమయంలో గంటలకు 200 కిమీ కంటే ఎక్కువ వేగంతో గాలులు వీచాయి. ఈ గాలుల ధాటికి ఇళ్లు, ప్రభుత్వ భవనాలు, ఆసుపత్రులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ భారీ తుపాను ధాటికి భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇప్పటి వరకూ పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. అయితే, మృతుల సంఖ్య అసాధారణ రీతిలో ఉంటుందని స్థానిక అధికారులు పేర్కొంటున్నారు. వందలు, వేల సంఖ్యలో ప్రజలు మరణించి ఉంటారని ఫ్రాన్స్ అంతర్గత మంత్రిత్వ శాఖ తెలిపింది.

బీజేపీకి ఓటేయొద్దు : ఢిల్లీ సీఎం అతిషి

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (ఋషి ప్రతినిధి): వచ్చే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఓటేయొద్దని అక్కడి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అతిషి.. సల్వార్ కమీజ్, శాలువా, రూ.500 మీ ఐదేళ్ల అవసరాలను తీర్చలేవని ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎన్నికలప్పుడు బీజేపీ ఇచ్చే వాటి కోసం ఆశపడొద్దని అతిషి సూచించారు. అర్వింద్ కేజ్రివాల్ ఆలోచనల నుంచి వచ్చిన ఉచిత కరెంట్, ఉచిత తాగునీరు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మొహల్లా క్లినిక్‌లలో ఉచిత వైద్యం లాంటి మీ ఐదేళ్ల అవసరాలను తీర్చగలుగుతాయని చెప్పారు. ఢిల్లీలో పేదల కోసం పనిచేసే నాయకుడు అర్వింద్ కేజ్రీవాల్ ఒక్కరేనని అతిషి అన్నారు. కాబట్టి పేదలు బీజేపీ నాయకులతో చాలా జాగ్రత్తగా ఉండాలని అతిషి చెప్పారు. ఎందుకంటే బీజేపీ నాయకులు అభివృద్ధి పేరుతో పేదల ఆవాసాలను ధ్వంసం చేస్తారని, పేదల ఓట్లను తొలగిస్తారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

నెహ్రూ లేఖలను మాకు అప్పగించండి
రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభ్వుతం లేఖ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (ఋషి ప్రతినిధి): భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రాసిన లేఖల విషయంపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం లేఖ రాసింది. నెహ్రూ రాసిన లేఖలను తిరిగి అప్పగించాలని ప్రధానమంత్రి సంగ్రహాలయం కోరింది. 2008లో ఆ లేఖలను సోనియా గాంధీ తీసుకెళ్లినట్లు పేర్కొంది. వాటిని తిరిగి అప్పగించే విషయంలో సహకరించాలని లేఖలో విజ్ఞప్తి చేసింది. చరిత్రక ప్రాముఖ్యత కలిగిన నెహ్రూ లేఖలను జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ 1971లో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీకి అప్పగించింది. అయితే 2008లో యూపీఏ ప్రభుత్వ హయాంలో ఆ లేఖలను సోనియా గాంధీకి పంపారు. అప్పటి నుంచి అవి సోనియా వద్దే ఉన్నాయి. ఆ లేఖలను తిరిగి అప్పగించాలని ఈ ఏడాది సెప్టెంబర్‌లోనే ప్రధాన మంత్రి లైబ్రరీ కోరింది. దీనిపై స్పందించకపోవడంతో రాహుల్ గాంధీకి డిసెంబర్ 10న మరోసారి లేఖ రాసింది. కనీసం ఫొటో కాపీలు లేదా డిజిటల్ కాపీలైనా అందజేయాలని అందులో కోరింది.

ట్రాక్టర్లతో ర్యాలీగా శంభూ బార్డర్‌కు రైతులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (ఋషి ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్‌లను నెరవేర్చాలంటూ రైతులు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. పంజాబ్-హర్యానా మధ్యనున్న శంభూ బార్డర్‌లో రైతులు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా భద్రతా బలగాలు అడ్డుకుంటుండటంతో.. వారు అక్కడే మకాం వేసి ఆందోళన చేస్తున్నారు. సోమవారం పంజాబ్ నుంచి రైతులు ర్యాలీగా ట్రాక్టర్‌లపై శంభూ బార్డర్‌కు బయలుదేరారు. ఈ నేపథ్యంలో భద్రతాబలగాలు శంభూ బార్డర్‌లో భద్రతను కట్టుదిట్టం చేశాయి. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా బారీకేడ్లను మరింత పెంచారు. పంటకు కనీస మద్ధతు ధర సహా పలు డిమాండ్ల పరిష్కారం కోసం రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్నారు. కానీ కేంద్ర సర్కారు మాత్రం వారి ఆందోళనను పట్టించుకోవడం లేదు.

ప్రభాస్‌కు షూటింగ్‌లో గాయం

అగ్ర కథానాయకుడు ప్రభాస్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ఓ సినిమా షూటింగ్‌లో భాగంగా.. ఆయన గాయపడినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ విషయాన్ని ప్రభాస్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'కల్కి 2898 ఏడీ'. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.1100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాను వచ్చే ఏడాది జపాన్‌లో విడుదల చేస్తున్నారు మేకర్స్. జనవరి 3న జపాన్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా జపాన్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొనాల్సి ఉంది ప్రభాస్. అయితే తాను ఈ వేడుకకు రాలేకపోతున్నానని ప్రభాస్ వెల్లడించారు. మీరు నాపై చూపిస్తున్న ప్రేమకు, అభిమానాలకు ధన్యవాదాలు. జపాన్‌లోని అభిమానులని కలవాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. కానీ మూవీ షూటింగ్‌లో నా కాలుకు గాయమైంది. దీంతో ఈ జపాన్‌కు రాలేకపోతున్న.. ఈ విషయంలో నన్ను క్షమించండి అంటూ ప్రభాస్ రాసుకోచ్చాడు.

తుపాకీని సరెండర్ చేసిన మోహన్‌బాబు

ఫ్యామిలీ గొడవల నేపథ్యంలో నటుడు మంచు మోహన్ బాబు తన లైసెన్స్‌డ్ గన్‌ను పోలీసులకు సరెండర్ చేశారు. మోహన్ బాబు తన పర్సనల్ పీఆర్వో ద్వారా డబుల్ బ్యారెల్ గన్‌ను చంద్రగిరి పోలీసులకు అప్పగించిట్లు

సమాచారం. గతకొన్ని రోజులుగా మంచు మోహన్ అతడి కుమారుడు మంచు మనోజ్‌లకు మధ్య వివాదాలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మోహన్ బాబు, మంచు మనోజ్ బాబు పోలీసులను ఆశ్రయించగా.. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా వారి తుపాకుల్ని సరెండర్ చేయమని పోలీసులు ఆదేశించారు.

ఆయుధ పూజకు స్టెప్పులేసిన రాజమౌళి

ఆస్కార్ అవార్డు విజేత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్. కీరవాణి ఇంట్లో పెళ్లి బాజాలు మోగిన విషయం తెలిసిందే. ఆయన చిన్న కుమారుడు మత్తు వదలరా ఫేం శ్రీ సింహా తాజాగా పెళ్లి బంధంలోకి అడుగుపెట్టాడు. సీనియర్ నటుడు మురళీ మోహన్ మనవరాలు రాగ మాగంటిని శ్రీసింహ వివాహం చేసుకున్నాడు. అయితే వీరి పెళ్లిలో రాజమౌళి దంపతులు అమ్మా నాన్న ఓ తమిళ అమ్మాయి సినిమాలోని 'లంచ్ కొస్తావా మంచె కొస్తావా' పాటకు స్టెప్పులేసిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియో ఇప్పటికే వైరల్‌గా మారింది. అయితే పెళ్లి అనంతరం శ్రీ సింహ బారాత్ జరుగగా.. ఈ వేడుకలో రాజమౌళి మళ్లీ తన డాన్స్‌తో అలరించాడు. ఎన్టీఆర్ నటించిన దేవర సినిమాలోని ఆయుధ పూజ పాటకి కీరవాణి పెద్ద కొడుకు కాలా భైరవతో కలిసి స్టెప్పులేశాడు. కాగా ఈ వీడియోను మీరు చూసేయండి.

బాధిత కుటుంబాన్ని కలుస్తా: అల్లుఅర్జున్

ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆమె కుమారుడు శ్రీతేజ్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను తాను కలవలేక పోతున్నానంటూ అల్లు అర్జున్ తాజాగా తెలిపారు. బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. 'దురదృష్టకర సంఘటన తర్వాత వైద్య సంరక్షణలో ఉన్న శ్రీతేజ్ గురించి నేను ఆందోళన చెందుతున్నాను. బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. ప్రస్తుతం కొనసాగుతున్న న్యాయపరమైన విచారణ కారణంగా.. ఈ సమయంలో శ్రీతేజ్‌ను, అతడి కుటుంబాన్ని కలవలేకపోతున్నాను. త్వరలోనే వారి కుటుంబాన్ని కలిసి మాట్లాడతాను. వైద్యపరంగా, కుటుంబ పరంగా వారిని ఆదుకుంటానని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాను' అని అల్లు అర్జున్ ట్వీట్ చేశారు. కాగా, సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌ను ఈనెల 13న చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అనంతరం శనివారం ఉదయం బెయిల్‌పై ఆయన్ని విడుదల చేశారు.

అల్లుఅర్జున్ సీఎం అవుతాడు జోతిష్యుడు వేణు స్వామి

తన వివాదాస్పద వ్యాఖ్యలతో ఎప్పుడు వార్తల్లో నిలిచే ప్రముఖ జోతిష్యుడు వేణు స్వామి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశాడు. జైలుకి వెళ్లిన వాళ్లందరూ సీఎం అవుతున్నారు కాబట్టి అల్లు అర్జున్ కూడా ఫ్యూచర్‌లో సీఎం అవుతాడని తెలిపాడు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. జైలుకు వెళ్లిన అనంతరం జగన్ ఎలా కసితో బయటికి వచ్చాడో అంతకంటే 100 100 రేట్ల ఫైర్‌తో అల్లు అర్జున్ బయటికి వచ్చాడు. అతడు ఇప్పుడు పాన్ ఇండియన్ స్టార్ అయ్యాడు. భవిష్యత్‌లో ముఖ్యమంత్రి కూడా అయ్యే ఛాన్స్ ఉంది అంటూ వేణు స్వామి తెలిపాడు.

ఆలయంలో ఇళయరాజాకు అవమానం

దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజాకు ఆలయంలో అవమానం జరిగినట్లు తెలుస్తుంది. తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరులో ఉన్న ఆండాళ్ దేవాలయంలో గర్భగుడికి వెళ్లిన ఇళయరాజాను అక్కడున్న పూజారులు బయటకు పంపించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. డిసెంబర్ 16 నుంచి మార్గశిర మాసం ప్రారంభమవుతుండటంతో తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు ఆండాళ్ ఆలయంలోని అండాళ్, రంగమన్నార్‌లన్ దర్శించుకునేందుకు ఇళయరాజా ఆలయానికి చేరుకున్నాడు. ఆలయంలోకి వెళ్లిన అనంతరం ఇళయరాజాతో పాటు చిన్నజీయర్ కూడా అతడి వెంట ఉన్నాడు. అయితే స్వామివారి దర్శనం కోసం గర్భగుడి ముందు ఉన్న అర్ధ మండపంలోకి రాజా ప్రవేశించడానికి ప్రయత్నించగా.. అక్కడ ఉన్న పూజారులతో పాటు చిన్న జీయర్ కూడా బయటనే ఉండమని చెప్పారు. దీంతో అర్ధ మండపం మెట్ల దగ్గర నిలబడి ఇళయరాజా ఆలయ మర్యాదలను స్వీకరించడంతో పాటు స్వామివారిని దర్శించుకున్నాడు. అయితే గర్భగుడిలోకి ఇళయరాజాను రానివ్వక పోవడం కలకలం రేపింది. ఈ విషయంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో పాటల్లో స్వామిని కీర్తించిన సంగీత విద్వాంసుడికి దక్కిన గౌరవం ఇదేనా అంటూ కామెంట్లు పెడుతున్నారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

మనకు టాలెంట్ ఉంటే ఎలా ఉన్నామన్నది ముఖ్యం కాదు

తమిళ దర్శకుడు అట్లీపై కామెడియన్ వ్యాఖ్యలు దుమారం

తమిళ దర్శకుడు అట్లీపై బాలీవుడ్ స్టార్ కామెడియన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వివాదాస్పదంగా మారాయి. తమిళ దర్శకుడు అట్లీ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. రాజా రాణి సినిమాతో హిట్ అందుకొని తేరి, మెర్సల్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. రీసెంట్ బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్‌తో జవాన్‌తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. అయితే ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం బేబి జాన్. విజయ్ తేరి సినిమాకు రీమేక్‌గా వస్తున్న ఈ సినిమాలో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. కీర్తి సురేష్, వామిక గబ్బి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. కపిల్ శర్మ కామెడీ షోకి హాజరైన ఈ చిత్రబృందానికి ఒక చేదు అనుభవం ఎదురైంది. ఈ షోలో భాగంగా.. కపిల్ శర్మ అట్లీని అడుగుతూ.. "మీరు కథ చెప్పడానికి ఏ స్టార్ హీరో దగ్గరికైన వెళ్లినప్పుడు వాళ్లు అట్లీ ఎక్కడున్నారు అని అడిగారా" అంటూ కపిల్ ప్రశ్నించాడు. అయితే కపిల్ మాటల్లోని ఉద్దేశం అర్థం చేసుకున్న అట్లీ తనదైన శైలీలో గట్టిగా సమాధానమిచ్చాడు. "ఇలాంటి ప్రశ్న నన్ను ఎందుకు అడుగుతున్నారో నాకు అర్థమైంది. ఈ ప్రశ్నకు నా ఆన్సర్ ఒక్కటే. మనకు టాలెంట్ ఉన్నప్పుడు మనం ఎలా ఉన్నాము అనేది పెద్ద విషయం కాదు. నేను ఈ విషయంలో ముందుగా దర్శకుడు ఏఆర్ మురుగదాస్‌కి ధన్యవాదాలు చెప్పాలి. నా దర్శకత్వంలో వచ్చిన రాజా రాణి సినిమాను నిర్మించింది ఆయనే. అతడు నన్ను నమ్మాడు కాబట్టే ఇలా ఉన్నాను. అయితే రాజా రాణి కథతో మురుగదాస్ దగ్గరికి వెళ్లినప్పుడు అతడు నా కథను మాత్రమే చూశాడు తప్ప నా లుక్ ఎలా ఉంది అనేది చూడలేదు. కాబట్టి.. ప్రపంచం కూడా మన పనినే చూడాలి తప్ప.. మన లుక్‌ని బట్టి మనల్ని అంచనా వేయకూడదు". అంటూ అట్లీ చెప్పుకోచ్చాడు. అయితే కపిల్ శర్మ అట్లీ లుక్స్‌పై కామెంట్ చేయడంతో అతడి తీరుపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. కాగా ఈ వీడియోను మీరు కూడా చూసేయండి.

లాలెట్టన్ మోహన్ లాల్

ఒకవైపు ఫ్యామిలీ గొడవలతో సతమవుతున్న మంచు ఫ్యామిలీ.. మరోవైపు తమ కలల ప్రాజెక్ట్ కన్నప్పను పూర్తి చేసే పనిలో పడింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా మళయాలం స్టార్ నటుడు మోహన్ లాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో లాలెట్టన్ (మోహన్ లాల్) కిరాట అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది.

సిమ్రాన్.. షేక్

డబ్ల్యూపీఎల్ 2025 వేలంలో భారీ ధర

1.90 కోట్లతో అత్యధిక ధర పలికిన క్రికెటర్

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2025 వేలం ఆదివారం బెంగళూరులో ముగిసింది. ఈ వేలంలో 19 మంది ప్లేయర్లని ఫ్రాంఛైజీలు కొనుగోలు చేశాయి. భారత్‌కి చెందిన మిడిలార్డర్ బ్యాటర్ సిమ్రాన్ షేక్ రూ.1.90కోట్లతో అత్యధిక ధర పలికిన అమ్మాయిగా నిలిచింది. సిమ్రాన్‌ను గుజరాత్ జెయింట్స్ కొనుగోలు చేసింది. వేలంలో అత్యధిక ధరకి అమ్ముడుపోయిన విదేశీ ప్లేయర్‌గా డీండ్రా డాటిన్ (వెస్టిండీస్) నిలిచింది. ఆమెని కూడా గుజరాత్ 1.70 కోట్లకు కొనుగోలు చేసింది. వేలంలో 16 ఏళ్ల కమలిని కూడా మంచి ధర దక్కింది. తమిళనాడుకి చెందిన కమలిని రూ.10 లక్షల కనీస ధరతో వేలంలోకిరాగా.. ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఆఖరి వరకూ పోటీపడిన ముంబయి ఇండియన్స్ రూ.1.60 కోట్లకి కొనుగోలు చేసింది.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు

స్మృతి మంధాన (కెప్టెన్), సబ్బినేని మేఘన, జార్జియా వేర్హమ్, శ్రేయాంక పాటిల్, ఆశా శోభన, సోఫీ డివైన్, రేణుకా సింగ్, కేట్ క్రాస్, కనికా అహుజా, డానీ వ్యాట్, సోఫీ మొలినెక్స్, ఏక్తా బిష్ట్, రిచా ఘోష్, ఎలిస్ పెర్రీ, ప్రేమా రావత్, జోషితా వీస్, రాఘవి బిస్ట్, జాగ్రావి పవార్.

గుజరాత్ జెయింట్స్ జట్టు

ఆష్లే గార్డనర్, బెత్ మూనీ (కెప్టెన్), దయాలన్ హేమలత, హర్లీన్ డియోల్, లారా వోల్వార్డ్, షబ్నమ్ షకీల్, తనూజా కన్వర్, ఫోబీ లిచ్ఫీల్డ్, మేఘనా సింగ్, కాష్వి గౌతమ్, సయాలీ సత్ఘరే, దీండ్ర డాటిన్, సిమ్రాన్ షేక్, డేనియల్ గిబ్సన్, ప్రఖికా నాయక్, ప్రియా మిశ్రా, మన్నత్ కశ్యప్, భారతి ఫుల్మాలి.

యూపీ వారియర్స్ జట్టు

అలిస్సా హీలీ (కెప్టెన్), అంజలి శ్రావణి, దీప్తి శర్మ, గ్రేస్ హారిస్, కిరణ్ నవగిరే, తహ్లియా మెక్గ్రాత్, బృందా దినేష్, సైమా ఠాకూర్, పూనమ్ ఖేమ్నార్, గౌహర్ సుల్తానా, చమరి అథపత్తు, ఉమా ఛెత్రి, రాజేశ్వరి గైక్వాడ్, శ్వేతా సెహ్రావత్, సోఫీ ఎక్లెస్టోన్, క్రాంతి గౌర్, ఆరుషి గోయల్, అలన్నా కింగ్.

ముంబై ఇండియన్స్

హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), అమన్‌జోత్ కౌర్, అమేలియా కెర్, క్లోయి ట్రియోన్, పూజా వస్త్రాకర్, సైకా ఇషాక్, యస్తిక భాటియా, షబ్నిమ్ ఇస్మాయిల్, అమన్‌దీప్ కౌర్, ఎస్ సజ్నా, కీర్తన్, నదీన్ డి క్లెర్క్, జి కమలిని, సంస్కృతి గుప్తా, అక్షిత మహేశ్వరి, హేలీ మాథ్యూస్, జింటిమణి కలితా, నటాలీ స్కివర్.

ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు

ఆలిస్ క్యాప్సీ, అరుంధతి రెడ్డి, జెమీమా రోడ్రిగ్స్, జెస్ జొనాసెన్, మారిజానే కాప్, మెగ్ లానింగ్ (కెప్టెన్), మిన్ను మణి, రాధా యాదవ్, షెఫాలీ వర్మ, శిఖా పాండే, నందిని కశ్యప్, ఎన్ చరణి, సారా బ్రైస్, నిక్కీ ప్రసాద్, స్నేహ దీప్తి, తానియా భాటియా, టిటాస్ సాధు, అన్నాబెల్ సదర్లాండ్.

టీవీ అంపైర్‌పై నెటిజన్ల

తీవ్ర విమర్శలు

క్రీజును వీడకుండా రజత్ పటీదార్ నిరసన

దేశవాళీ ప్రతిష్టాత్మక టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2024 ఫైనల్లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ముంబై వర్సెస్ మధ్య ప్రదేశ్ మధ్య జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌కు టీవీ అంపైర్‌గా వ్యవహరించిన కేఎన్ అనంతపద్మనాభన్ ఘోర తప్పిదం చేశాడు. ఓ వైడ్ విషయంలో ముంబైకి అనుకూలంగా నిర్ణయాన్ని ప్రకటించాడు. ఈ తప్పిదంపై కన్నెర్ర చేసిన మధ్యప్రదేశ్ కెప్టెన్, ఆర్‌సీబీ బ్యాటర్ రజత్ పటీదార్.. క్రీజును వీడకుండా నిరసన తెలియజేశాడు. మరోసారి టీవీ రిప్లేలను పరిశీలించాలని పట్టు బట్టాడు. దాంతో అనంతపద్మనాభన్ మరోసారి టీవీ రిప్లేలను పరిశీలించి తన నిర్ణయాన్ని మార్చుకొని వైడ్ ఇచ్చాడు. ఈ ఎక్స్‌ట్రా డెలివరీని రజత్ పటీదార్ భారీ సిక్సర్‌గా తరలించాడు. ఈ ఘటన సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చనీయాంశమైంది. టీవీ అంపైర్ అనంతపద్మనాభన్‌పై నెటిజన్లు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో మధ్యప్రదేశ్ ముందుగా బ్యాటింగ్ చేయగా.. ఆఖరి ఓవర్ చివరి బంతిని ముంబై పేసర్ శార్దూల్ ఠాకూర్ స్లోగా.. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ లైన్‌లో వేయగా.. బంతి వైడ్ మార్క్‌ను ధాటి వెళ్లింది. ఈ బంతిని ఆడేందుకు రజత్ పటీదార్ ముందుకు జరిగి బ్యాట్‌ను ఊపాడు. కానీ బంతి కనెక్ట్ కాలేదు. ఆఫ్ సైడ్ మార్క్ బయట బంతి పిచ్ అవ్వడంతో ఫీల్డ్ అంపైర్ వైడ్ ఇవ్వగా.. ముంబై రివ్యూ తీసుకుంది. టీవీ అంపైర్ రిప్లేలను పరిశీలించి వైడ్ కాదని పేర్కొన్నాడు. బ్యాటర్ ముందుకు జరిగాడని చెప్పాడు. కానీ బంతి ఆఫ్ సైడ్ మార్క్ బయట పిచ్ అయ్యిందని, క్లియర్ వైడ్ అంటూ రజత్ పటీదార్.. ఫీల్డ్ అంపైర్లతో వాగ్వాదానికి దిగాడు. క్రీజును వీడకుండా నిరసనను తెలియజేశాడు. దాంతో టీవీ అంపైర్ మరోసారి రిప్లేలను పరిశీలించి వైడ్ అని ప్రకటించాడు. 'క్షమించండి.. ఔట్ సైడ్ పాపింగ్ క్రీజు బయట బంతి పిచ్ అయ్యింది. ఇది నేను చూడలేదు.'అని అనంతపద్మనాభన్ వివరణ ఇచ్చాడు. దాంతో మధ్యప్రదేశ్‌కు ఎక్స్‌ట్రా డెలివరీ లభించగా.. ముంబై రివ్యూ కోల్పోయింది. ఈ ఎక్స్‌ట్రా డెలివరీని రజత్ పటీదార్ సిక్సర్‌గా తరలించాడు. ఈ మ్యాచ్‌లో ముంబై 5 వికెట్ల తేడాతో విజయం సాధించి రెండో సారి ముస్తాక్ అలీ ట్రోఫీని ముద్దాడింది. 2022లో ఆ జట్టు తొలిసారి ఈ టైటిల్‌ను అందుకుంది. ఫైనల్లో ముందుగా బ్యాటింగ్ చేసిన మధ్యప్రదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 174 పరుగులు చేసింది. రజత్ పటీదార్(40 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లతో 81 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ముంబై బౌలర్లలో శార్దూల్ ఠాకూర్, రాయ్‌స్టోన్ డయాస్ చెరో రెండు వికెట్లు తీయగా.. అథర్వ అంకోలేకర్, శివమ్ దూబే, సూర్యాన్ష్ షెడ్గే తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన ముంబై 17.5 ఓవర్లలో 5 వికెట్లకు 180 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. సూర్యకుమార్ యాదవ్‌తో పాటు సుర్యాన్ష్ షెడ్గే(15 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 36 నాటౌట్) రాణించాడు.

టీమిండియాకు ఫాలో ఆన్ గండం..

ఈ మ్యాచ్‌ను భారత్ డ్రా చేసుకోవాలన్నా.. ఓటమి తప్పించుకోవాలన్నా ముందుగా ఫాలో ఆన్ గండం తప్పించుకోవాలి. అందుకోసం భారత్ తొలి ఇన్నింగ్స్‌లో కనీసం 246 పరుగులు చేయాలి. ఇప్పటికే 51 పరుగులు చేయడంతో మరో 195 పరుగులు చేస్తే టీమిండియా ఫాలో ఆన్ గండం గట్టెక్కుతోంది. క్రీజులో ఉన్న రోహిత్, కేఎల్ రాహుల్‌తో పాటు తర్వాతి బ్యాటర్లు నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా కీలక ఇన్నింగ్స్ భాగస్వామ్యం నెలకొల్పితేనే ఇది సాధ్యమవుతోంది. ఎందుకంటే టెయిలెండర్లపై నమ్మకం పెట్టుకోలేం. అంతేకాకుండా నాలుగో రోజు పూర్తిగా బ్యాటింగ్ చేస్తేనే.. ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి తప్పించుకోగలదు. లేకుంటే మరో ఘోర పరాజయం తప్పదు.

ఒత్తిడిలో భారత్ జట్టు

తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 51/4

సింగిల్ డిజిట్‌కే టాప్ ఆర్డర్ పరిమితం

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445

6 వికెట్లతో రాణించిన బుమ్రా

గబ్బా టెస్టుకి వరుణుడు పదే పదే అద్దంకి ఆస్ట్రేలియాతో గబ్బా వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో భారత్ జట్టు ఒత్తిడిలోకి వెళ్లిపోయింది. మ్యాచ్‌లో మూడో రోజైన సోమవారం ఆట ముగిసే సమయానికి భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 51/4తో నిలిచింది. క్రీజులో కేఎల్ రాహుల్ (33 బ్యాటింగ్: 64 బంతుల్లో 4%ఇ%4), రోహిత్ శర్మ (0 బ్యాటింగ్: 6 బంతుల్లో) ఉన్నారు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులు చేయగా.. భారత్ జట్టు ఇంకా 394 పరుగులు వెనకబడి ఉంది. వర్షం, వెలుతురులేమి కారణంగా ఈరోజు దాదాపు రెండు సెషన్ల ఆట తుడిచిపెట్టుకుపోయింది. మ్యాచ్‌లో మూడో రోజైన సోమవారం ఓవర్ నైట్ స్కోరు 405/7తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా జట్టు.. తొలి సెషన్‌లోనే 445 పరుగులకి ఆలౌటైంది. ఆ జట్టులో నిన్న అలెక్స్ క్యారీ 70 పరుగులు చేయగా.. ట్రావిస్ హెడ్, స్టీవ్‌స్మిత్ శతకాలు నమోదు చేసిన విషయం తెలిసిందే. భారత్ బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా 6 వికెట్లు, మహ్మద్ సిరాజ్ రెండు, అక్షదీప్, నితీశ్ రెడ్డి చెరో వికెట్ పడగొట్టారు. ఆస్ట్రేలియా ఆలౌట్ తర్వాత మొదటి ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ జట్టుకి ఆరంభం నుంచి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూ వచ్చాయి. యశస్వి జైశ్వాల్ (4), శుభమన్ గిల్ (1), విరాట్ కోహ్లీ (3), రిషబ్ పంత్ (9) వరుసగా సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్‌కి చేరిపోయారు. ఒకవైపు వికెట్లు కోల్పోతుండగా.. మరోవైపు వర్షం కూడా టీమిండియాను ఇబ్బంది పెట్టింది. దాంతో క్రీజులోని కేఎల్ రాహుల్ కూడా ఏకాగ్రతతో ఆడటానికి ఇబ్బందిపడుతూ కనిపించాడు. రాహుల్‌తో పాటు ప్రస్తుతం క్రీజులో కెప్టెన్ రోహిత్ శర్మ ఉన్నాడు. కానీ.. గత మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ రోహిత్ శర్మ సింగిల్ డిజిట్ స్కోరుకే ఔటైన విషయం తెలిసిందే.

నిప్పులు చెరిగిన స్టార్క్

టీమిండియా యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్‌ను ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ మరోసారి బోల్తాకొట్టించాడు. గబ్బా వేదికగా జరుగుతున్న మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో రెండో బంతికే పెవిలియన్‌కు చేర్చాడు. తొలి బంతి ఔట్ సైడ్ ఎడ్జ్ తీసుకుని ఫోర్త్ స్లిప్-గల్లీ నుంచి బౌండరీ వెళ్లింది. అయితే రెండో బంతిని ఫ్లిక్ షాట్‌గా బౌండరీ సాధించాలని జైస్వాల్ యత్నించాడు. అది నేరుగా షార్ట్ మిడ్ వికెట్‌లో ఉన్న మిచెల్ మార్ష్ చేతుల్లోకి వెళ్లింది. ఈ సిరీస్‌లో జైస్వాల్‌ను స్టార్క్ ఔట్ చేయడం మూడోసారి. రెండో టెస్టులో జైస్వాల్‌ను తొలి బంతికే ఔట్ చేసిన స్టార్క్ ఈ మ్యాచ్‌లో రెండో బంతికి పెవిలియన్‌కు చేర్చాడు. కాగా, జైస్వాల్ ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ల ముందు తడబడుతున్నాడు. టెస్టుల్లో తొమ్మిది ఇన్నింగ్స్‌ల్లో ఆరు సార్లు లెఫ్టార్మ్ పేసర్లకే వికెట్ సమర్పించుకున్నాడు. 158 బంతుల్లో 17.33 సగటుతో 104 పరుగులు చేసి ఆరు సార్లు వికెట్ కోల్పోయాడు.మరోవైపు మిచెల్ స్టార్క్ తన తర్వాతి ఓవర్‌లోనే మరో వికెట్ సాధించాడు. శుభ్‌మన్ గిల్‌ను బోల్తాకొట్టించాడు. స్టార్క్ వేసిన బంతిని డ్రైవ్‌కు ప్రయత్నించి గల్లీలో ఉన్న మిచెల్ మార్ష్‌కు గిల్ చిక్కాడు. దీంతో టీమిండియా ఆరు పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 117.1 ఓవర్లలో 445 పరుగుల భారీ స్కోరు చేసింది. ట్రావిస్ హెడ్ (152బీ 160 బంతుల్లో, 18 ఫోర్లు), స్టీవ్ స్మిత్ (101బీ 190 బంతుల్లో, 12 ఫోర్లు) శతకాలు సాధించారు. అలెక్స్ కేరీ (70బీ 88 బంతుల్లో, 7 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధశతకం బాదాడు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా ఆరు, మహ్మద్ సిరాజ్ రెండు, ఆకాశ్ దీప్, నితీశ్ కుమార్ రెడ్డి చెరో వికెట్ తీశారు. ఓవర్‌నైట్ స్కోరు 405/7తో మూడో రోజు ఆటను ఆరంభించిన ఆసీస్ మరో 40 పరుగులే చేసి చివరి మూడు వికెట్లు కోల్పోయింది.

బుమ్రాకు ఇసా గుహ క్షమాపణ

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాతో పాటు అతని అభిమానులకు ఇంగ్లండ్ మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఇసా గుహ క్షమాపణలు చెప్పింది. దురుద్దేశంతో తాను ఆ పదాన్ని ఉపయోగించలేదని స్పష్టం చేసింది. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్ట్‌లో బుమ్రా ఐదు వికెట్ల ఘనతను అందుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే బుమ్రాను కొనియాడుతూ.. ఇసా గుహ 'మోస్ట్ వాల్యుబుల్ ప్రిమేట్'అనే పదాన్ని ఉపయోగించింది. ప్రిమేట్ అనేది చింపాజీ క్యారెక్టర్‌తో తీసిన ఆంగ్ల హాస్య చిత్రం పేరు. దాంతో బుమ్రాను ఇసా గుహ చింపాంజీతో పోల్చిందని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. తన తప్పును తెలుసుకున్న ఇసా గుహ.. మూడో రోజు ఆట ఆరంభంలోనే బుమ్రాతో పాటు అతని అభిమానులకు క్షమాపణలు తెలియజేసింది.

కోహ్లిపై మండిపడుతున్న

అభిమానులు, మాజీ క్రికెటర్లు

విరాట్ కోహ్లి తీరు మారలేదు. ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని వేటాడి వికెట్ పారేసుకునే తన బలహీనతను బ్రిస్బేన్ లో జరుగుతున్న మూడో టెస్టులోనూ కొనసాగించాడు. టీమ్ అప్పటికే త్వరగా రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్నప్పుడు బాధ్యతాయుతంగా ఆడాల్సిన కోహ్లి.. ఇలా ఔటవడం అభిమానులు, మాజీ క్రికెటర్లను తీవ్ర అసంతృప్తికి గురి చేస్తోంది. కోహ్లి రిటైరవ్వాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తుండటం గమనార్హం. ఆస్ట్రేలియాతో బ్రిస్బేన్ లోని గబ్బా స్టేడియంలో జరుగుతున్న మూడో టెస్టులోనూ టీమిండియా కష్టాల్లో పడింది. టాపార్డర్ వైఫల్యం.. కోహ్లి బాధ్యతారాహిత్యమైన షాట్ మ్యాచ్ లో ఆస్ట్రేలియా పైచేయి సాధించేలా చేసింది. దీంతో ఎక్స్ లో రిటైర్‌అనే హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్ అవుతోంది. విరాట్ కోహ్లితోపాటు కెప్టెన్ రోహిత్ శర్మ రిటైరవ్వాలంటూ ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. మూడో రోజు లంచ్ కు ముందు హేజిల్‌వుడ్ బౌలింగ్ లో ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని వేటాడబోయి విరాట్ కోహ్లి.. వికెట్ కీపర్ కేరీకి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అతడు ఇలా ఔటవడం ఇదే తొలిసారి కాదు. చాలా రోజులుగా విరాట్ బలహీనత ఇదే. దానిని అతడు అధిగమించకపోవడంతో ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోహ్లి టెస్టుల్లో నుంచి రిటైర్ కావాల్సిందే అని డిమాండ్ చేస్తున్నారు. ఈ టెస్టులో అతడు కేవలం 3 పరుగులకే ఔటయ్యాడు.విరాట్ కోహ్లి ఔటైన తీరుపై అటు మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, సంజయ్ మంజ్రేకర్ లాంటి వాళ్లు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని ఆడాల్సిన అవసరం ఏముందంటూ గవాస్కర్ మండిపడ్డాడు. ఈ మ్యాచ్ లో కామెంటరీ చేస్తున్న అతడు.. విరాట్ ఔటవగానే తన అసహనం వ్యక్తం చేశాడు."ఆ బంతి నాలుగో స్టంప్ పై పడి ఉంటే అర్థం చేసుకునేవాడిని. కానీ చాలా దూరంగా ఉంది. ఏదో, ఎనిమిదో స్టంప్ దగ్గర పడింది. అసలు దానిని ఆడాల్సిన అవసరం లేదు. అతడు చాలా నిరాశ చెంది ఉంటాడు. కోహ్లి కాస్త ఓపిక పట్టి ఉంటే.. రాహుల్ తో కలిసి అలాగే ఆడుతూ ఉంటేవాడు" అని గవాస్కర్ అన్నాడు. రెండో టెస్టులోనూ కోహ్లి ఇలా ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని ఆడి వికెట్ పారేసుకున్నాడు. 2004లో సచిన్ టెండూల్కర్ ఇలాగే ఇబ్బంది పడుతున్న సమయంలో ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని ఆడకుండా ఎలా తనను తాను నిగ్రహించుకున్నాడో చూసి నేర్చుకోవాలని పలువురు కోహ్లికి సూచిస్తున్నారు. అటు మరో మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ కూడా కోహ్లి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. అతని పేరు ప్రస్తావించకుండా టీమ్ లో కొందరు బ్యాటర్లు పదే పదే ఒకే తప్పును రిపీట్ చేస్తున్నారని, ఈ విషయంలో బీసీసీఐ ఆలోచించి బ్యాటింగ్ కోచ్ పాత్రను పరిశీలించాల్సిన అవసరం ఉందని అతడు స్పష్టం చేశాడు.

మతమార్పిడి..

మేలుకో తెలంగాణ

రోడ్డుపై బారికేడ్లకు..
రోడ్డు పక్కన గోడలకు..
బహిరంగ ప్రదేశాల్లో..
దవాఖానల లోపల..
దవాఖానల బయట..
సువార్త సభల పోస్టర్లే..
క్రైస్తవ మతప్రచార హోరే..
యథేచ్ఛగా మతమార్పిడులు
అందంగా లవ్ జిహాద్‌లు
నిమ్న వర్గాలే లక్ష్యం..
ఆర్థిక పరిస్థితులే గురి..
మేలుకో తెలంగాణ..!
తేరుకో తెలంగాణ..!!

మాలిగే అభిషేక్ కురుమ
భజరంగ్ దళ్
విద్యానగర్ జిల్లా సంయోజ

ఒకవైపు లవ్ జీహాద్.. మరోవైపు మతమార్పిడులు.. ఇంకోవైపు మత ప్రచార సభలు.. ఇవే ఇప్పుడు తెలంగాణ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు. శతాబ్దాల పాటు పరాయి పాలకుల పాలనలో బతికినా.. ఇన్ని రోజులు తెలంగాణ తన ఉనికిని కాపాడు కుంటూనే వచ్చింది. భారత్, సహా ఇతర రాష్ట్రాల తో పోల్చితే తెలంగాణ పరిస్థితు లు భిన్నం. ఇక్కడి ప్రజల జీవనం అన్ని రాష్ట్రాల కన్నా ప్రత్యేకం. నిజాం పాలనలో ఇక్కడి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. రజాకార్ల క్రూర త్వాన్ని చూశారు. అయినా.. తమ సంస్కృతిని విడిచిపెట్టలేదు. బతుకమ్మ అయితేనేం.. భోనం అయితేనేం.. శతాబ్దాల చరిత్ర కలిగినవే. మిగ తా రాష్ట్రాల కన్నా తెలంగాణ ప్రత్యేకం అన్నది అందుకే. అందుకే ఇక్కడ మత మార్పిడులు తక్కువ. మత మార్పిడి అనే జాఢ్యం ఆంధ్రప్రదేశ్‌ను పట్టిపీడించినా.. తెలంగాణకు పాకలేదు. ఉమ్మడి పాలనలోనూ తెలంగాణలో మత మార్పిడులు జరిగింది నూటికి ఒక్కరో, ఇద్దరో. వాస్తవానికి ఏపీలో మతమార్పిడులు ప్రమాదపుటంచునకు చేరిపోయాయి. ఇంకొన్ని రోజులు పోతే.. ఏపీ ఓ మతానికి చెందిన రాష్ట్రంగా మారినా ఆశ్చర్యపోనవసరం లేదు. అందుకే పవన్ కల్యాణ్ లాంటి ప్రముఖులు సనాతన ధర్మం గొప్పతనాన్ని నొక్కి చెప్తున్నారు. గోదావరి పరివాహకం మొదలు.. రాయలసీమ వరకు హిందూ జనాభాను మించి పోతున్న ఊర్లు, మండలాలు లెక్కలేనన్ని ఉన్నాయి.

ఇప్పుడు ఆ కోవలోకి చేరే దిశగా తెలంగాణ

లో పరిస్థితులు మారుతున్నట్లు కనిపిస్తోంది. చాప కింద నీరులా గల్లీగల్లీకో చర్చి వెలు స్తోంది. వీధివీధికో లవ్‌జీహాద్ ఘటన జరుగు తోంది. ఇదంతా ఎస్సీ, ఎస్టీలను లక్ష్యం గా చేసుకొని క్రైస్తవ మిషనరీలు నాట్యం చేస్తున్నా యి. ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకొని.. కొందరు పాస్టర్లు మతమార్పిడికి ప్రోత్సహి స్తున్నారు. మొన్నటికి మొన్న ఓ ప్రభుత్వ టీచర్.. విద్యార్థులకు బైబిల్ పంచిపెట్టడం విస్మయం కలిగించిన సంఘటన. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, విజ్ఞానపు దారులవైపు నడిపించాలి. కానీ, మతమార్పిడులను పాఠశా లల్లోనే ప్రోత్సహించ డం అత్యంత హేయం. ఇక.. జగిత్యాల జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో క్రిస్‌మస్ సెలబ్రేషన్ కోసం డ్యాన్స్ ప్రాక్టీస్ చేయడం కన్నా ఘోరం ఇంకోటి ఉ ండదు. రోగుల బాగోగులు పట్టించు కోకుండా, క్రిస్‌మస్ కోసం దవాఖానలోనే సయ్యాటలు ఆడటం ఎంత వరకు కరెక్ట్? ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం ఎందుకు సీరియస్‌గా ఉ ండటం లేదు? ఛైసా లాంటి సంఘటనలు ఇప్పటికే వర్గ విభజనకు ఆజ్యం పోశాయి. అప్పటి ప్రభుత్వం హిందువుల ఆగ్రహానికి గురైంది. ప్రభుత్వాలు కొందరికే కొమ్ముకాయడం వల్ల ఇలాంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. తప్పు చేసినవారిని వెంటనే దండిస్తే, పరిస్థితి అదుపులో ఉండేది. కానీ అలా జరగడం లేదు.

ముందు జాగ్రత్త ఏంటంటే.. తెలంగాణలో ఇప్పుడిప్పుడే మతమార్పిడులు మొదలవుతున్నా యి. వాటిని ఆదిలోనే అంతం చేయాలి. తెలంగాణ సంస్కృతిని పది కాలాల పాటు జాగ్రత్తగా చూసుకోవాలంటే.. బతుకమ్మ, భోనాన్ని పదిలంగా కాపాడుకోవాలనుకుంటే.. మత మార్పిడులు చేసే దుండగులను తరిమి తరిమి కొట్టాలి. ఆర్థిక బలహీనతలను లక్ష్యంగా చేసుకొని మతం మారాలని చెప్పే ముఠాలను ఉరికించి కొట్టాలి. అప్పుడే తెలంగాణ ఘనంగా నిలుస్తుంది. ఏపీ ప్రజలు ఇప్పుడు ఘోషిస్తున్నదీ దీనిపైనే. ఏపీలో సంక్రాంతి లాంటి పండుగ లను ఘనంగా జరుపుకుంటారు. అయినా, తెలంగాణ బతుకమ్మ, అమ్మవారి భోనంపై వారికి ప్రత్యేకమైన అభిమానం. తెలంగాణ సంస్కృతి, ఇక్కడి ప్రజల భోలాతనాన్ని చూసి ముచ్చటపడతారు. దాన్ని ఎప్పటికీ కాపాడుకో వాలంటే మత మార్పిడులను అడ్డుకోవాల్సిందే. దీనికోసం ఇల్లిల్లూ ఉద్యమంలా నడుం కట్టాలి. మత ప్రచారం చేసేవారి నుంచి తోటివారిని కాపాడుకోవాలి.

కాల భైరవ మంత్రం

భైరవ అంటే భవిష్యత్తులో జరిగే సంఘటనలు, ఇబ్బందులు, సమస్యలను అడ్డుకోవడం అని అర్థం. కాల భైరవుడు తన భక్తులను భయంకరమైన శత్రువులు, దురాశ, కామం, కోపం నుండి రక్షిస్తాడు. కాలభైరవుడిని ఆరాధించే వారు జ్ఞానం, విముక్తి మూలాన్ని కలిగి ఉంటారు. శివుని (కాలభైరవుడు) పాదాల సామీప్యానికి వెళతారు. శివుడు 52 శక్తి పీఠాలలో ఒక్కొక్క భైరవుడిని కాపలాగా ఉంచాడు. ఈ రూపాలు శివుడి వ్యక్తీకరణలుగా పరిగణిస్తారు. అందుకే కాలభైరవ రూపాలు 52.



భైరవ మంత్రాలు :

కష్టములు తొలగుటకు : ఓం హ్రూం జ్రూం భం కాలభైరవాయ సంకష్టనాశాయ నమః
శత్రువినాశమునకు : ఓం హ్రూం జ్రూం భం కాలభైరవాయ శత్రువినాశాయ భీషణాయ నమః
యుద్ధంలో గెలవడానికి : ఓం హ్రూం జ్రూం భం కాలభైరవాయ సంగ్రామ జయదాయినే నమః
దుఃఖ నివారణకు : ఓం హ్రూం జ్రూం భం కాలభైరవాయ దుఃఖ నివారణాయ నమః
వ్యాధి నివారణకు : ఓం హ్రూం జ్రూం భం కాలభైరవాయ వ్యాధినివారణాయ నమః
గ్రహదోష నివారణకు : ఓం హ్రూం జ్రూం భం కాలభైరవాయ గ్రహస్వరూపాయ గ్రహాణాంపతయే నమః
వివాహ సిద్ధికి : ఓం హ్రూం జ్రూం భం కాలభైరవాయ మాంగళ్యరూపాయ నమః
విఘ్న నివారణకు : ఓం హ్రూం జ్రూం భం కాలభైరవాయ విఘ్న నివారణాయ నమః
దివ్య దృష్టికి : ఓం హ్రూం జ్రూం భం కాలభైరవాయ యోగినేత్రాయ నమః
విష నివారణకు : ఓం హ్రూం జ్రూం భం కాలభైరవాయ గరుడరూపాయ నమః
అపవాదులు, అపకీర్తి పోవుటకు: ఓం హ్రూం జ్రూం భం కాలభైరవాయ కళంకనాశాయ నమః
సిద్ధానుగ్రహప్రాప్తికి : ఓం హ్రూం జ్రూం భం కాలభైరవాయ సిద్ధస్వరూపాయ నమః
అధికార ప్రాప్తికి : ఓం హ్రూం జ్రూం భం కాలభైరవాయ పాలకరూపాయ నమః
భయ నివారణకు: ఓం హ్రూం జ్రూం భం కాలభైరవాయ భయహంత్రే నమః
ధ్యాన సిద్ధికి : ఓం హ్రూం జ్రూం భం కాలభైరవాయ ధ్యానాదిపతయే నమః
మంత్ర సిద్ధికి : ఓం హ్రూం జ్రూం భం కాలభైరవాయ మంత్రప్రకాశాయ మంత్రరూపాయ నమః

ముఖ్యమైన భైరవ మంత్రాలు:

ఉగ్రభైరవ మంత్రము : ఓం నమో భగవతే ఉగ్రభైరవాయ షర్వ విఘ్ననాశాయ ఠ ఠ స్వాహా
మహాభీమ భైరవ మంత్రం : హ్రీం నమో మహభీమ భైరవాయ సర్వలోక భయంకరాయ సర్వ శత్రు సంహారకారణాయ హ్రూం హ్రూం దేవదత్తం ధ్వంసయ ధ్వంసయ స్వాహా
క్రోధ భైరవ మంత్రం : ఓం ఐం హ్రీం బ్లూం క్రోధ భైరవాయ నమః
కపాల భైరవ మంత్రం : ఓం ఐం హ్రీం ఏం కపాల భైరవాయ నమః
అఘోర భైరవ మంత్రం : హ్రీం రీం అఘోర భైరవాయ దేవదత్తం మోహయ మోహయ హూం ఫట్ స్వాహా

ఉన్మత్త భైరవ మంత్రం :

ఓం ఐం ల్బ్రూం ఉన్మత్త భైరవాయ నమః
చండ భైరవ మంత్రం : ఓం ఐం హ్రీం ఉం చండ భైరవాయ నమః
రురు భైరవ మంత్రం : ఓం ఐం హ్రీం ఇం రురు భైరవాయ నమః
అసితాంగ భైరవ మంత్రం : ఓం ఐం హ్రీం అం అసితాంగ భైరవాయ నమః
క్షేత్రపాల భైరవ మంత్రం : క్షాం క్షేత్ర పాలాయ నమః
బడబానల భైరవ మంత్రం : పాం ఓం నమో భగవతే బడబానల భైరవాయ జ్వల జ్వల ప్రజ్వల వైరిలోకం దహదహ స్వాహా
మహాభైరవ మంత్రం : ఓం శ్రీం మం మహాభైరవాయ నమః
సంహార భైరవ మంత్రం : ఓం ఐం హ్రీం అం సంహార భైరవాయ నమః
భీషణ భైరవ మంత్రం : ఓం ఐం హ్రీం ఊం భీషణ భైరవాయ నమః
మోహన భైరవ మంత్రం : ఓం శ్రీం మోం మోహన భైరవాయ నమః
వశీకరణ భైరవ మంత్రం : ఓం శ్రీం వం వశీకరణ భైరవాయ నమః
ధూమ్ర భైరవాయ నమః : ఓం శ్రీం ధూం ధూమ్ర భైరవాయ నమః
సింహ భైరవ మంత్రం : ఓం శ్రీం సిం సింహ భైరవాయ నమః
రక్త భైరవ మంత్రం : ఓం హ్రీం స్ర్రం రక్త భైరవాయ నవ శవ కపాల మాలాలంకృతాయ నవాంబుధ శ్యామలాయ ఏహి ఏహి శీఘ్రమేహి ఏం ఐం ఆగామి కార్యం వదవద అఖిలోపాధిం హరహర సౌభాగ్యం దేహి మే స్వాహా.

- శివవాణి

ధర్మ పరిరక్షణే ధ్యేయంగా..
సంస్కృతిని కాపాడే లక్ష్యంగా..
మన ఔన్నత్యాన్ని పెంచేలా..
మన ఔచిత్యాన్ని చాటేలా..
తెలుగు చరిత్రలోనే తొలిసారి..
ధర్మం కోసం అక్షర తపస్సు చేస్తూ..
తెలుగు ప్రజల కోసం వస్తున్నది..

"ఋషి తెలుగు దినపత్రిక"

'కురుక్షేత్రం' అన్న పేరుతో..
సంపాదకీయాన్ని తీసుకొస్తున్నది
ఆసక్తి కలిగిన రచయితలు..
ధర్మ పరిరక్షకులు..
ఈ అక్షర యజ్ఞంలో
పాలుపంచుకోవాలని విజ్ఞప్తి.
కురుక్షేత్రం పేజీ కోసం తమ
వ్యాసాలు పంపి
మరింత మందికి జ్ఞానాన్ని
ప్రసాదించాలని వినతి.

కాపాడుకుందాం
మన దేశాన్ని!
మన ధర్మాన్ని!!

మత మార్పిడి వ్యతిరేక చట్టం.. ఆవశ్యకత

స్వాతంత్ర్యానికి ముందు.. కొన్ని హిందూ పాలకుల రాజ్యాల్లో మతమార్పిడి నిరోధక చట్టాలు తీసుకొచ్చారు. అంటే.. క్రైస్తవీకరణను నిరోధించడం, బ్రిటీష్ మిషనరీల నుంచి హిందూ మతపరమైన గుర్తింపును కాపాడటమే ఈ చట్టాల లక్ష్యం. హిందూ సమాజంలోని అట్టడుగు కులాలు, తెగలను రక్షించడానికి 1936లో రాయ్‌గఢ్ చీఫ్ చక్రధర్ సింగ్ రాయ్‌గఢ్ రాష్ట్ర మార్పిడి చట్టాన్ని అమలు చేశారు.

పాట్నా ఫ్రీడమ్ ఆఫ్ రిలిజియన్ యాక్ట్- 1942, సర్గుజా స్టేట్ అపోస్టాసీ యాక్ట్-1945, ఉదయపూర్ స్టేట్ యాంటీ కన్వర్షన్ యాక్ట్-1946 ఆ కోవలోనివే. కానీ.. స్వాతంత్ర్యం తర్వాత మత మార్పిడిని నిరోధించే కఠిన చట్టాలేవీ అమలు కాలేదు. పార్లమెంట్‌లో పలు బిల్లులు ప్రవేశపెట్టినా అమలు కాలేదు. మత మార్పిడి (నియంత్రణ, నమోదు) బిల్లును 1954లో పెట్టారు. ఇది మిషనరీల లైసెన్సు, ప్రభుత్వ అధికారులతో మతమార్పిడి నమోదును అమలు చేయాలని సూచించింది. కానీ, ఈ బిల్లు లోక్‌సభలో మెజారిటీ మద్దతును కూడగట్టడంలో విఫలమైంది. 196 1979లోనూ బిల్లులు పాస్ కాలేదు. అయితే, 2015లో కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ.. రాజ్యాంగం ప్రకారం శాంతిభద్రతలు రాష్ట్ర పరిధిలోని అంశం కాబట్టి, బలవంతపు, మోసపూరిత మతమార్పిడులకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో చట్టాన్ని రూపొందించలేమని స్పం చేసింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వాలు అలాంటి చట్టాలను రూపొందించవచ్చు. వాస్తవానికి భారత రాజ్యాంగం ప్రకారం స్వచ్ఛందంగా మతం మారడం వ్యక్తి హక్కు కిందే లెక్క. కానీ బలవంతపు మార్పిడులు మానవ హక్కులకు విరుద్ధం. బహుళ సాంస్కృతిక దేశమైన భారత్.. ఇప్పుడు ఇదే క్లిష్టమైన సమస్యను ఎదుర్కొంటున్నది. చాలా రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు, హరిజనులను క్రైస్తవంలోకి మారుస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు హిందూ అమ్మాయిలను పెళ్లిళ్ల ద్వారా ఇస్లాంలోకి మారుస్తున్నారని కూడా వార్తలు వస్తున్నాయి. వీటినే లవ్ జిహాద్‌గా పిలుస్తున్నారు. ఇలాంటివి అడ్డుకోవటానికి చట్టాలు పకడ్బందీగా ఉండాల్సిన అవసరం ఉంది.

రాష్ట్రాల్లో చట్టాలు ఇలా..

- ఒడిశా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, తమిళనాడు, ఉత్తరాఖండ్‌లో ఈ మతమార్పిడి వ్యతిరేక చట్టాలు ఒక్కోలా ఉన్నాయి. వాటిని పరిశీలిస్తే..
- ఒడిశా మత స్వేచ్ఛ చట్టం-1967: మతమార్పిడి నిరోధక చట్టాన్ని ఆమోదించిన మొదటి రాష్ట్రం ఒడిశా. ఈ చట్టం ప్రకారం, మత మార్పిడికి పాల్పడాలనుకునే ఏదైనా వ్యక్తి లేదా సమూహం జిల్లా మేజిస్ట్రేట్‌కు ఒక నెల నోటీసు ఇవ్వాలి, ఆ తర్వాత వారు స్వచ్ఛందంగా మత మార్పిడి జరిగిందో లేదో తెలుసుకోవడానికి విచారణ నిర్వహిస్తారు.
- మధ్యప్రదేశ్ మత స్వేచ్ఛ చట్టం-1968: చట్టం ప్రకారం, తన/ఆమె మతాన్ని మార్చుకోవాలనుకునే వ్యక్తి జిల్లా మేజిస్ట్రేట్ నుండి ముందస్తు అనుమతి పొందాలి. ఈ చట్టం ఉల్లంఘనలకు జైలు శిక్ష, జరిమానాలు విధిస్తారు.
- అరుణాచల్‌ప్రదేశ్ మత స్వేచ్ఛ చట్టం-1978: మత మార్పిడికి ముందు వ్యక్తి జిల్లా మేజిస్ట్రేట్ నుండి ముందస్తు అనుమతిని పొందవలసి ఉంటుంది.
- గుజరాత్ మత స్వేచ్ఛా చట్టం-2003: ఇది బలవంతంగా, మోసం లేదా ప్రేరేపణ ద్వారా మతమార్పిడులను నిషేధిస్తుంది. జిల్లా మేజిస్ట్రేట్ ముందస్తు అనుమతిని పొందేందుకు మతం మారాలని భావిస్తున్న వ్యక్తులు లేదా సమూహాలు అవసరం.
- హిమాచల్ ప్రదేశ్ మత స్వేచ్ఛా చట్టం-2006: ఇది హిమాచల్‌లో మోసపూరిత మత మార్పిడులను నిషేధిస్తుంది. మతం మార్చడానికి ముందు ఒక వ్యక్తి లేదా సమూహం జిల్లా మేజిస్ట్రేట్ ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.
- ఉత్తరాఖండ్ మత స్వేచ్ఛ చట్టం-2018 : ఇది ఉత్తరాఖండ్‌లో మోసపూరిత మత మార్పిడులను నియంత్రిస్తుంది.
- ఉత్తరప్రదేశ్ మత మార్పిడి నిషేధ చట్టం-2021: ఈ చట్టం బలవంతంగా, మోసం లేదా ప్రేరేపణ లేదా వివాహం ద్వారా జరిగే మత మార్పిడులను నిషేధిస్తుంది. ఇది అటువంటి మార్పిడిని గుర్తించదగిన నేరంగా పరిగణిస్తారు. మరొక మతంలోకి మారాలని భావిస్తున్న వ్యక్తులు లేదా సమూహాలు కనీసం 60 రోజుల ముందుగా జిల్లా మేజిస్ట్రేట్‌కు తెలియజేయాలి. మత మార్పిడి కోసం చేసుకున్న వివాహాలను రద్దు చేసేందుకు కూడా వర్తిస్తుంది.

OWNED, PUBLISHED AND PRINTED BY **TIRUMALASHETTY RAMACHANDRA RAO**, PRINTED AT VAIBHAV ART PRINTERS, #11-5-419, RED HILLS, LAKADIKAPOOL, HYDERABAD500004, TELANGANA, PUBLISHED AT 6-1-628/4/7, MARKET ROAD, KHIRATABAD, HYDERABAD-4, TELANGANA EDITOR : **BOMMAKANTI SHRAVAN KUMAR**, RNI REGD NUMBER: APTEL/2008/26409, CELL: 9666711515, EMAIL: rhushinews@gmail.com